

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 48 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 02 - ఆగస్టు - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.

### ఓ మహిళ ఇంటికి వెళ్లి స్వయంగా వితంతు పింఛను

## అందించిన సీఎం చంద్రబాబు



రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ సందడి

జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో చంద్రబాబు పర్యటన

ఓ కుటుంబంతో ఆత్మీయంగా ముచ్చటించిన సీఎం చంద్రబాబు

అమరావతి : ఇవాళ ఆగస్టు 1వ తేదీ కాగా, రాష్ట్రవ్యాప్తంగా మిగతా..2లో

### జగన్ అండ్ కో విచ్చలవిడిగా

## దోపిడే,లూటే చేశారు..

ప్రైవేట్ చేతుల్లో ఉన్న లిక్కర్ వ్యాపారాన్ని జగన్ తన చేతుల్లోకి తీసుకున్నారని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

మద్యం తయారీ దగ్గర నుంచి అమ్మకం దాకా అంతా జగనే పర్యవేక్షించారని ఆరోపించారు.

చిరు వ్యాపారుల దగ్గర కూడా ఆన్‌లైన్ సేవలు ఉంటాయని...



కానీ వేల కోట్ల వ్యాపారం చేసే లిక్కర్ షాపుల్లో ఎందుకు పెట్టలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. కూటమి నేతలు ఎవరూ, కక్షగట్టి ఎవరినీ అరెస్టులు చేయించడం లేదని, దీనికి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డే ఉదాహరణ అని తెలిపారు.

### ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును

## ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలు
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు'పై దిశానిర్దేశం
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని,

అమరావతి : ప్రజలకు మంచి చేసే పాలన అందించాల్సిన బాధ్యత తమదైతే, ఆ మంచిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేపు ప్రారంభం కానున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు' వంటి అంశాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజలకు ఆ విషయాలను వివరించాలని సూచించారు.

**అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ సాయం**



తమ ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా అర్హుడైన ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000 అందిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా, రాష్ట్ర వాటా రూ. 5,000, కేంద్రం వాటా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,342.92 కోట్లు విడుదల చేసిందని వివరించారు. అర్హులైన రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అర్హులు మిగిలిపోతే, 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు అరకొర సంక్షేమం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా రైతులను నిరాశపరిచిందని విమర్శించారు. సంక్షేమం రెండింతలు, ఆనందం రెండింతలు గత ప్రభుత్వంతో పోలిస్తే, మిగతా..2లో

### అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్-

## యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్?!

- అమెరికాతో కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకునేందుకు భారత్ విముఖత
- యుద్ధ విమానాల కొనుగోలుపై ఆనాసక్తి
- ట్రంప్ రివెంజ్ టారిఫ్?లకు ప్రతీకారంగా!

ఢిల్లీ : భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తున్నఅమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎఫ్?-35 యుద్ధ



విమానాల డీల్‌కు బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ఎఫ్?-35 విమానాల కొనుగోలుపై భారత్ ఆసక్తి చూపడం లేదని బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో భారత్ ముందుకెళ్లాలనుకోవడం లేదని వెల్లడించింది. ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

**టారిఫ్ వార్? ఎఫెక్ట్?**

భారత్‌పై 25శాతం టారిఫ్‌లతోపాటు,

### 70 దేశాలకు అధిక టారిఫ్‌తో

## షాకిచ్చిన ట్రంప్...



- పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్
- 10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను పెంచిన ట్రంప్
- భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్
- పాకిస్థాన్‌కు 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గింపు

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు.

### సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి

## ఆధారాలు గుర్తించాం

- ఆ బాంబు పేలిన రోజు ఈసీ దాక్కోవడానికి అవకాశం ఉండదని వ్యాఖ్య
- బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపణ
- రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని వెల్లడి
- అధికారి రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని హెచ్చరిక
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఎన్నికల సంఘం

**ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం**



ఢిల్లీ : ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు.

### మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి - రూ.600 కోట్లతో అభివృద్ధి

గుడివాడ-కంకిపాడు మధ్య 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం

నిధులు మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం



అమరావతి : కంకిపాడు నుంచి గుడివాడ మధ్యలో 27 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే పనులు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద 600 కోట్ల రూపాయలతో నిధులను ఈ రహదారి కోసం మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ మిగతా..2లో

## ఏపీ పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

ఫలితాలు విడుదల చేసిన హెూంమంత్రి అనిత

మంగళగిరిలోని డీజీపీ ఆఫీసులో ఫలితాలు విడుదల చేసిన హెూంమంత్రి




అమరావతి : ఆంధ్రప్రదేశ్?లో పోలీసు కానిస్టేబుళ్ల తుది ఫలితాలు విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హెూంమంత్రి వంగలపూడి అనిత వీటిని విడుదల చేశారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చిన కానిస్టేబుల్ పోస్టుల ఫలితాలు ఇప్పుడు విడుదల చేస్తున్నామని అనిత స్పష్టంచేశారు. మొత్తం 6100 పోస్టులకు 5.3 లక్షల దరఖాస్తులు మిగతా..2లో

### కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు



- కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీత
- లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపణ

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 'మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి' అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి,

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

## చేరిన కాళేశ్వరం కమిషన్ నివేదిక

- కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- గురువారం నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేత
- ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. ఈ రోజు ఆ నివేదిక ముఖ్యమంత్రికి చేరింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అనేక వైఫల్యాలు ఉన్నాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు బాధ్యులని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వ్యవస్థాగత విధానాలకు విరుద్ధంగా వ్యక్తుల ఇష్టానుసారం పనులు జరిగాయని, ఉన్నతస్థాయి ఒత్తిడులకు తలొగ్గి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

### కేటీఆర్, జగదీష్ రెడ్డికి

## హైకోర్టులో ఊరట..

- తమపై నమోదైన కేసును కొట్టేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి..
- తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు.

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు



చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్ , జగదీష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవాళ(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది. తాజాగా ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ.. మిగతా..2లో

వార్త తెలుగు దినపత్రిక
శనివారం- 02 - ఆగస్టు - 2025

## ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రెండింతలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే సూపర్ సిక్స్ లోని రెండు హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. శనివారం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడంతో పాటు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 పింఛను ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని, ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది పార్టీ కార్యకర్తలేనని, నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

### వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించండి

కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే, కొందరు ఓర్చుకోలేకపోతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు పన్నుతూ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కుట్రల వల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులను కోరారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలవడమే కాకుండా, వారి మనసులను కూడా గెలుచుకోవాలని సీఎం సూచించారు. గతంలో మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని, ఇప్పుడు అలా జరగకూడదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తున్నామని, వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలే ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్త అని, వారే ప్రజల మనసు గెలుచుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం

అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ ఈరోజు విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై ఆయన మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దానిని రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల దొంగతనం జరుగుతోందని ఎప్పటి నుంచో అనుమానిస్తున్నామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్రమాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇది దేశద్రోహం కంటే తక్కువేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. అధికారులు రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఈసీ ఖండించింది. నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపారు. రాహుల్ గాంధీ వంటి నేతల బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తమ అధికారులకు స్పష్టం చేశామని ఈసీ పేర్కొంది. పారదర్శకంగా పనిచేస్తూ ఆరోపణలను విస్మరించాలని సూచించింది.

## 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్...

అదే సమయంలో పాకిస్థాన్‌కు టారిఫ్‌ను తగ్గిస్తూ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ విధించారు. వివిధ దేశాలపై టారిఫ్‌ను భారీగా పెంచారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ప్రస్తుతం ఉన్న పది శాతానికి 40 శాతాన్ని జత చేశారు. భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్, పాకిస్థాన్‌పై పది శాతం తగ్గించారు. ఆ దేశంపై 29 శాతంగా ఉన్న పన్నును 19 శాతానికి తగ్గించారు. జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో వెల్లడించారు. పరస్పర సుంకాలను సవరించడానికి, వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి. భారత్, కెనడా దేశాలకు చెందిన దిగుమతులపై విధించిన టారిఫ్ మాత్రం నేటి నుంచి అమల్లోకి వస్తుందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

## ఓ మహిళ ఇంటికి వెళ్లి స్వయంగా వితంతు పింఛను అందించిన సీఎం చంద్రబాబు

పింఛన్ల పంపిణీ సందడి నెలకొంది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెళ్లి వితంతు పింఛన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన అలివేలమ్మ కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలివేలమ్మ పెద్ద కుమారుడు వేణుగోపాల్ చేనేత కార్మికుడు. సీఎం ఆయన మగ్గాన్ని పరిశీలించారు. వేణుగోపాల్ తన కుమారుడు హర్షవర్ధన్ (6)కు 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధి చేకూరినట్లు సీఎంకు వివరించారు. అనంతరం అలివేలమ్మ చిన్న కుమారుడు, ఆటో డ్రైవర్ జగదీశ్‌తో చంద్రబాబు మాట్లాడారు. అనంతరం, జగదీశ్ ఆటోలో సీఎం చంద్రబాబు ప్రజావేదిక వద్దకు ప్రయాణించారు. ఈ ప్రయాణంలో ముఖ్యమంత్రి ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా చేరువవుతున్నాయో స్వయంగా తెలుసుకోవడానికి సీఎం చంద్రబాబు ఈ పర్యటన చేపట్టారు. ఇంటివద్దే పింఛన్ అందించి లబ్ధిదారుల ఇబ్బందులను తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కేటీఆర్, జగదీష్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

తెలంగాణ జాగృతి కార్యకర్తలు మల్లన్న కార్యాలయంపై దాడి చేశారు. అయితే కొన్ని రోజులు వాడీవేడిగా నడిచిన దాడి ప్రస్తావన ఆ తర్వాత ఎందుకో డీలా పడింది. అయితే కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై ఇప్పటివరకూ బీఆర్ఎస్ పార్టీ కానీ కేటీఆర్ కానీ స్పందించికపోవడం గమనార్హం.

## కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు

కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి-బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నట్లుగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బనకచర్లపై లోకేశ్ బరితెగించి మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించే పనిలో ఉండగా, ఢిల్లీలో పీఠాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీ మౌనంగా ఉంటోందని ధ్వజమెత్తారు.

## ఆ ఎమ్మెల్యేలకు అనర్హత తప్పదు!



ఇటీవలి కాలంలో సుప్రీం కోర్టు మూడు సందర్భాల్లో కీలకమైన తీర్పులు వెలువరించింది. గవర్నర్, రాష్ట్రపతి, స్పీకర్ల విచక్షణాధికారాలకు ఏ మేరకు పరిమితులుంటాయన్న విషయమై ఈ తీర్పులు అత్యంత కీలకంగా మారాయి. ఈ సంవత్సరం ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని 2025, ఏప్రిల్ 8న తీర్పు చెప్పిన సుప్రీం కోర్టు.. నాలుగు రోజుల తర్వాత అంటే ఏప్రిల్ 12న రాష్ట్రపతికి కూడా గవర్నర్ పంపించిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయాలు తీసుకోవాల్సిందేనని తీర్పు చెప్పింది. ఇప్పుడు తెలంగాణలో 10 మంది ఫిరాయింపుదారుల అనర్హత వేటుపై మూడు నెలల్లోగా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని చీఫ్ జస్టిస్ చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ రకమైన రాజకీయాల్లో రెండు జాతీయపార్టీలూ ఒకే తాను ముక్కలేనని తేలిపోయింది. ప్రత్యర్థి పార్టీల ప్రభుత్వాలను నియంత్రించడానికి, ఇబ్బందుల పాలు చేయడానికి, ప్రాంతీయపార్టీల అస్తిత్వాన్ని కనుమరుగు చేసేందుకు ఫిరాయింపులను ప్రోత్సహించడంలో రెండు జాతీయపార్టీలు ఒకదానిని మించినది మరొకటిగా చెప్పవచ్చు. ఫిరాయింపు చట్టం ఎందుకు తెచ్చారో కానీ%ొ% అది ఈ దేశ రాజకీయాల్లో ఎందుకూ పనికిరాకుండా పోయింది. దాన్ని చెత్తబుట్టలో వేస్తే సరిపోతుందేమో. స్పీకర్‌కు కాలపరిమితి లేని విచక్షణాధికారం ఉండటమనే ఒకే ఒక్క టెక్నికల్ అంశాన్ని అడ్డుపెట్టుకొని బ్లాటెంట్‌గా ఫిరాయింపులను ప్రోత్సహించే ఒక అనైతిక ప్రక్రియను స్పీకర్ చైర్ నిర్వహించడం అత్యంత దారుణమైన విషయం. ఈ రకమైన ధోరణి ఇవాళే కొత్తగా జరిగిందేమీ కాదు. గతంలో 2004లో ఎన్నికైన టీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించింది నాటి వైఎస్ఆర్ ప్రభుత్వం. దీనిపై టీఆర్ఎస్ ఫిర్యాదు చేస్తే.. అప్పటి స్పీకర్ వారిని ఏ పార్టీకీ చెందనివారిగా విడిగా కూర్చోబెట్టి.. సరిగ్గా అసెంబ్లీ చిట్టచివరి రోజున నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత ఈ జాడ్యం 2009లో కూడా కొనసాగింది. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోకపోవడం, రాజీనామాలు చేస్తే%ొ% వాటినీ ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టడం తెలంగాణ మలిదశ ఉద్యమంలో విపరీతంగా జరిగాయి. ఈ జాడ్యం చివరికి పార్లమెంట్‌కు కూడా తెలుగు రాజకీయాలతోనే అంటుకుంది. 2014లో తెలంగాణ వచ్చిన తర్వాత టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు పలు పార్టీల ఎమ్మెల్యేలు పార్టీ మారాలని, అధికార పార్టీలోకి చేరాలని ప్రయత్నించారు. ఇప్పటి కాంగ్రెస్ మాదిరిగా అప్పుడు టీఆర్ఎస్ విడివిడిగా ఎమ్మెల్యేల చేరికలను ప్రోత్సహించనే లేదు. నాడు టీడీపీ నుంచి కానీ, కాంగ్రెస్ నుంచి కానీ మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు చేరుతామంటేనే ఫిరాయింపు చట్టం పరిధిలో అనుమతించింది. ఇందులో నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి జాప్యం జరుగలేదు.

# ఏపీ పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

మొదటి పేజి తరువాయి



రాగా 4.59 లక్షల మంది హాజరయ్యారని, ఫైనల్స్?కి 33921 మంది అర్హత పొందారని వివరించారు. సెప్టెంబర్ నుంచి ట్రైనింగ్: సెలక్ట్ అయిన అభ్యర్థులకు ట్రైనింగ్ సెప్టెంబర్ నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. 9 నెలల్లో వారికి పోస్టింగ్ ఇస్తామని వెల్లడించారు. విశాఖకు చెందిన గండి నానాజీ 168 మార్కులతో మొదటి స్థానం. విజయనగరానికి చెందిన రమ్య మాధురి 159 మార్కులతో రెండో స్థానం, రాజమండ్రికి చెందిన అచ్యుత రావు 144.5 మార్కులతో మూడో స్థానం ఉన్నారని తెలిపారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు ఫలితాలు విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా జులై నెలలో ఏపీలో కానిస్టేబుల్ తుది రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా విడుదల చేయగా, ఈ పరీక్షలకు మొత్తం 37 వేల 600 మంది హాజరుకాగా, 33 వేల 921 మంది అర్హత సాధించారు. అనంతరం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో షీట్లను అందుబాటులో ఉంచి, జులై 11 నుంచి 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించారు. అభ్యంతరాల స్వీకరణ పూర్తైన తరువాత వాటిని పరిశీలించి తాజాగా తుది ఫలితాలు విడుదల చేశారు. 3 సంవత్సరాలు సాగిన ప్రక్రియ: 2023 జనవరిలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4.59 లక్షల మంది హాజరుకాగా మొత్తం 95 వేల 208 మంది అర్హత సాధించారు. వీరికి 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి నెలలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆర్ఎఫ్ఐడీ సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసి, దేహదారుఢ్య పరీక్షలు చేశారు. ఇందులో 38,910 మంది సెలక్ట్ అయ్యారు. వీరందరికీ జూన్ నెలలో రాత పరీక్ష నిర్వహించారు. అయితే గత ప్రభుత్వంలో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 2022లో 6 వేల 100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అనంతరం 2023 జనవరిలో నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షకు 4.59 మంది హాజరయ్యారు. వారిలో 95,208 మంది అభ్యర్థులు సెలక్ట్ అయ్యారు. 2023 ఫిబ్రవరి 5వ తేదీన ఈ ఫలితాలు విడుదలయ్యాయి. వీరందరికీ ఆ వెంటనే రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి. తొలుత 2023 మార్చి నెలలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తామంటూ మొదట షెడ్యూల్ విడుదల చేసి హాల్‌టికెట్లను సైతం జారీ చేశారు. అయితే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సాకుతో వాయిదా వేశారు. ఆ ఎన్నికలు అయిపోయిన తరువాత కూడా నియామక ప్రక్రియ కొనసాగించకుండా ఆపేశారు. దీంతో ఒకానొక సమయంలో అసలు ఈ పరీక్షలు నిర్వహిస్తారో లేదో తెలియక అభ్యర్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ జారీ కంటే 2 సంవత్సరాల ముందు నుంచే అభ్యర్థులు ఈ పరీక్షలకు ప్రిపేర్ అవుతుంటారు. వేరే పనులు చేసుకోలేక, ఈ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో అర్థం కాక చాలామంది మనోవేదనకు గురయ్యారు. అనంతరం ఎన్నికలలో ప్రభుత్వం మారడంతో, కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిపోయిన పరీక్షలను పూర్తి చేసింది. తాజాగా తుది పరీక్ష ఫలితాలను సైతం ప్రకటించింది.

## మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి - రూ.600 కోట్లతో అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

గడ్కరీ అంగీకారం తెలిపారు. విజయవాడ నుంచి గుడివాడకు చేరుకునేందుకు అత్యంత కీలకమైన ఈ రోడ్డు ప్రాధాన్యం గురించి బందరు ఎంపీ బాలశౌరి స్పెషల్ రిపోర్టుని రూపొందించి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి వివరించారు. అదే విధంగా మచిలీపట్నం పోర్టు నుంచి %చీ∞%-65 జాతీయ రహదారి వరకు ప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు 350 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిచి, ఈ రహదారులకు సంబంధించిన రిపోర్టులను రాష్ట్రం నుంచి తెప్పించి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లాలో ప్రస్తుతం అత్యంత ప్రమాదకర రహదారి అంటే గుడివాడ- కంకిపాడు మధ్య ఉన్నదే. 165, 65, 216 ఈ మూడు నేషనల్ హైవేలను కలిపే అత్యంత కీలకమైన రహదారి ఇది. గుడివాడ నుంచి విజయవాడకు వెళ్లేందుకూ ఈ రహదారి ఎంతో ముఖ్యం. ప్రస్తుతం ఇక్కడున్న ఇరుకైన రోడ్డుకి పక్కనే పంట కాలువ ఉండడంతో, ఎప్పుడూ దెబ్బతింటూనే ఉందనీ, నిత్యం వేలాది మంది ప్రజలు తల్లడిల్లుతున్నారని కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీ బాలశౌరి వివరించారు. అందుకే ఇక్కడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అలైన్‌మెంట్ సర్వే సైతం పూర్తయిందనీ, వీలైనంత త్వరగా పీఎం గతిశక్తి పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు. గుడివాడలో రూ.18.50 కోట్లతో: గుడివాడ పట్టణ పరిధిలో 216%∞% నేషనల్ హైవే విస్తరణ పనులకు ఈ వార్షిక ప్రణాళికలో 18.50 కోట్ల రూపాయల అంచనాతో ఇప్పటికే ప్రతిపాదనలు పెట్టామనీ, వాటిని సైతం మంజూరు చేయాలంటూ గడ్కరీకి ఎంపీ బాలశౌరి విజ్ఞప్తి చేశారు. విస్తరణ జాప్యంతో వాహనదారులు నిత్యం కష్టాలు పడుతున్నారని వివరించారు. గుడివాడలో 165, 216∞% మధ్య అనుసంధానానికి మరో 28.53 కోట్ల రూపాయలతో డీపీఆర్‌ను మోర్త్‌కు సమర్పించామని దానిని సైతం మంజూరు చేయాలని కోరారు మచిలీపట్నం, మంగినపూడి బీచ్ మధ్యలో 11.07 కిలోమీటర్ల రోడ్డుని 4 వరుసలుగా విస్తరించడంతో పర్యాటకానికి ఊతం ఏర్పడుతుందని ఎంపీ బాలశౌరి వివరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రగతిలో కీలకమైన ఈ ప్రాజెక్టులన్నింటికీ నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు



తెలిపారు. పోర్టు నుంచి రాకపోకలకు కీలకం: మచిలీపట్నం పోర్టు పూర్తయితే దానికి అనుసంధానంగా 350 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి చాలా అవసరమని ఎంపీ బాలశౌరి వివరించారు. 7 అండర్‌పాస్‌లు, 4 పైవంతెనల నిర్మాణం దీనిలో భాగంగా చేపట్టనున్నారు. వీటిలో ఫ్లైఓవర్ బీచ్ రోడ్డులో నిర్మించనున్నారు. %చీ∞%65 జాతీయ రహదారి నుంచి సరకు రవాణా వాహనాలు పోర్టుకు తరలించడానికి, తిరిగి తీసుకెళ్లడానికి ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఎంతో కీలకమని తెలియజేశారు.

## అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్- యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్?!

మొదటి పేజి తరువాయి



పెనాల్టీ విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వివాదానికి తెరలేపారు. ఈ చర్యలతో అసంతృప్తితో ఉన్న భారత్ రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో ముందుకువెళ్లాలనుకోవడం లేదని బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ట్రంప్ సుంకాలకు భారత్ తక్షణమే దీటుగా బదులిచ్చే యోచన చేయడం లేదని, అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగించాలని కోరుకుంటోందని ఆ కథనంలో వెల్లడించింది. అయితే కొత్త రక్షణ ఒప్పందాలను భారత్ ఆమోదించే అవకాశం లేదని తెలుస్తోంది. %ఖీ%-35 యుద్ధ విమానాల కొనుగోలుపై ఆసక్తి లేదని అమెరికా అధికారులకు భారత్ చెప్పినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఈ పరిణామంతో భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తోన్న అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు.

### స్వదేశీ యుద్ధ విమానాల తయారీపై భారత్? దృష్టి!

స్వదేశీ పరిజ్ఞానం, దేశీయ తయారీపై దృష్టి పెట్టడమే అమెరికా డీల్‌పై భారత్ ఆసక్తి చూపకపోవడానికి మరో కారణంగా తెలుస్తోంది. దేశీయంగా రక్షణ పరికరాలను సంయుక్తంగా తయారు చేయడం, రూపొందించడంపై దృష్టి సారించే ఒప్పందాలపైనే ఇండియా ఎక్కువ ఆసక్తి చూపుతుందని రక్షణశాఖ అధికారులు వెల్లడించినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞాన భాగస్వామ్యం, స్థానికంగా తయారీ, స్వదేశీ సామర్థ్య అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని వారు చెప్పినట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా, శత్రుభీకరమైన ఎఫ్?-35 యుద్ధవిమానాలను విక్రయించేందుకు యూఎస్ అంగీకరించింది .మోదీతో భేటీ అనంతరం ట్రంప్ డీల్‌పై ప్రకటన చేశారు.

### భారత్?కు రష్యా బంపర్ ఆఫర్?!

ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కీలకమైన కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చింది. ఈ జులైలో %ూఖ-57జు, ూఖ-35వీ% మల్టీరోల్ ఎయిర్ సుపీరియారిటీ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది. ఇందులో భాగంగా భారత్‌లోనే తయారు చేసుకునేందుకు -5 యుద్ధ విమానానికి సంబంధించి పూర్తి సాంకేతికత బదిలీ చేస్తామని రష్యా ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను రష్యన్ రక్షణ సంస్థ రోస్టెక్, విమానాల తయారీ సంస్థ సుఖోయ్ సమర్పించాయి. వచ్చే మూడు నాలుగేళ్లలో 20 నుంచి 30 వరకు %ూఖ-57జు% యుద్ధ విమానాల డెలవరీ చేసేలా ప్రతిపాదన చేశాయి. తర్వాత స్థానికంగా 2030 నాటికి 70 నుంచి 100 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసుకోవచ్చు. అంతేకాదు క్షీణిస్తున్న భారత స్క్వాడ్రన్ బలాన్ని తిరిగి పెంచేందుకు ఎయిర్‌కాఫ్ట్‌లను ఇచ్చేందుకు కూడా రష్యా ప్రతిపాదించింది. ఇప్పటికే నాసిక్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారీ కేంద్రంలో 220కి పైగా %ూఖ-30 వీఖ×% విమానాలను తయారు చేశారు. తాజా డీల్‌కు భారత్ అంగీకరిస్తే స్థానికీకరణ రేటు 60 శాతానికి చేరే అవకాశం ఉంది.

## జగన్ అండ్ కో విచ్చలవిడిగా దోపిడీ, లూటీ చేశారు..

మొదటి పేజి తరువాయి



తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్ధరాత్రి వెళ్లి ఎవ్వరినీ అరెస్ట్ చేయలేదని స్పష్టం చేశారు. సిట్ ఏడాది పాటు ఇన్వెస్టిగేషన్ చేసి, పూర్తి ఆధారాలతోనే అరెస్టులు చేస్తుందని చెప్పుకొచ్చారు. మిథున్ రెడ్డి అరెస్ట్ అనగానే వెంటనే వచ్చి లొంగిపోలేదని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) అమరావతిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఆధారాలు పక్కాగా ఉండటంతో కోర్టులను ఆశ్రయించినా, న్యాయ స్థానాలు కూడా బెయిల్ తిరస్కరించిన తర్వాతే మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారని మంత్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇచ్చారు. ప్రైవేట్ చేతుల్లో ఉన్న లిక్కర్ వ్యాపారాన్ని జగన్ తన చేతుల్లోకి తీసుకున్నారని మండిపడ్డారు. మద్యం తయారీ దగ్గర నుంచి అమ్మకం దాకా అంతా జగనే పర్యవేక్షించారని ఆరోపించారు. చిరు వ్యాపారుల దగ్గర కూడా ఆన్‌లైన్ సేవలు ఉంటాయని... కానీ వేల కోట్ల వ్యాపారం చేసే లిక్కర్ షాపుల్లో మాత్రం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు. వైసీపీ ప్రభుత్వం పేరు చెప్పి జగన్ అండ్ కో విచ్చలవిడిగా దోపిడీ, లూటీ చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆక్షేపించారు. లిక్కర్‌లో దోచుకున్న వేలకోట్ల ప్రజాధనాన్ని తమ ప్రభుత్వం వెనక్కు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. శాండ్ పాలసీని ప్రైవేట్ పాలసీ చేసి జేపీ వెంచర్స్‌కి కట్టబెట్టారని ఆరోపించారు. కాలపరిమితి ముగిసినా నకిలీ వే బిల్లులతో వేల కోట్లు దోచుకున్నారని ఆక్షేపించారు. దోచుకున్న ప్రజా సొత్తును వెనక్కి తీసుకొచ్చి, ఏపీ ఆర్థిక పరిస్థితి నిలదొక్కుకునేలా చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

### జగన్ కూడా అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారు: మంత్రి సత్యకుమార్

మద్యం కుంభకోణంలో దారులు వేరైనా.. వేరు ఒక్కటేనని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ఎక్కడ తీగ పట్టుకున్నా.. అసలైన వేరు వద్దకే వస్తోందని ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) సత్యసాయి జిల్లాలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న సిట్ అధికారులు రూ. 11కోట్లు పట్టుకున్నారని.. ఇది రూ.3500కోట్ల లిక్కర్ స్కామ్ అని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగి చనిపోయిన వారి ఆత్మలు ఘోషిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లాలో వేలాదిమంది మంచాన పడి నిర్జీవంగా ఉన్నారని తెలిపారు మంత్రి సత్యకుమార్. నేరస్థులను, కుంభకోణాలు చేసిన నిందితులని పరామర్శించేందుకు జగన్ వస్తున్నారని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే అరెస్టు చేయకూడదనేలా జగన్ వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రను ఎలా అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. జగన్ కూడా అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. కాల్ మనీ విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నా వదలమని వార్నింగ్ ఇచ్చారు. పోలీసుల పాత్ర ఉంటే ఉద్యోగాల నుంచి టెర్మినేట్ చేస్తామని స్పష్టం చేశారు. కాల్ మనీ బాధితులు ఎవరైనా సరే ధైర్యంగా ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ సూచించారు.

## పీఎం ప్రణయ్ పునరుజ్జీవం ఇచ్చేనా?

వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది, మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది.

### ఆ ఒక్కటీ నేర్చుకుంటే.. ఏఐతో నో రిస్క్!

గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యం పైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరు వుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే... ప్రధానమంత్రి ప్రాణమ్ పథకం.

### మరో మైలురాయి చేరిన ఇస్రో

### ఆరంభం, లక్ష్యాలు..

2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకంలో ముఖ్యమైన అంశం




ఇన్‌సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్‌గా ఇస్తుంది. అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి.

### డేటింగ్ యాప్‌లు ప్రమాదమే!

### ఇప్పటి వరకు ఉన్న పురోగతి..

2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రాణమ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500 టన్నుకు ప్రోత్సాహకం. 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి. యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా? బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా? అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు.

### తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?

### రీజనరేటివ్ అగ్రికల్చర్

పునరుత్పాదక వ్యవసాయం అనేది ఫలిత-ఆధారిత ఆహార ఉత్పత్తి వ్యవస్థ. ఇది నేల ఆరోగ్యాన్ని పెంపొందించి వాతావరణం, నీటి వనరులతోపాటు జీవవైవిధ్యాన్ని రక్షిస్తుంది.

# సంపాదకీయం

## ఆలూరు రాజగోపాల్ రెడ్డి పై. ఆలూరు ప్రసాద్ రెడ్డి. వార్నింగ్

శిక్ష నుండి విడుదల అయ్యాక ఇతని మీద 12 కేసులు నమోదు చేశారన్నారు

క్షమాబిక్ష కింద జైలు నుండి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తన మార్చుకోకపోవడం

గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తుందన్నారు

తక్షణమే ఉన్నతాధికారులు ఇతనిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ప్రజలు కోరుతున్నారన్నారు



ఆలూరు, తాడిపత్రి మండలం క్రైమ్, **కదిలించే వార్త/ ఆగస్టు 01:** తాడిపత్రి మండలం ఆలూరు: ఆలూరు గ్రామ ప్రజలను భయపెట్టే విధంగా ఆలూరు రాజగోపాల్ రెడ్డి అలియాస్ నూకల రాజగోపాల్ రెడ్డి చరిత్ర మళ్లీ చర్చనీయాంశంగా మారింది. గతంలో పలు హత్యలకు పాల్పడి, జీవితకాల శిక్ష అనుభవించిన ఆయన, క్షమాబిక్ష కింద జైలు నుండి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తన మార్చుకోకపోవడం గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, రాజగోపాల్ రెడ్డి గతంలో తెలిసీ తెలియకుండానే అనేక కిరాయి హత్యలకు పాల్పడ్డాడని, ఒక హత్య కేసులో శిక్ష అనుభవించాడని సమాచారం. ఆయన విడుదలైన తరువాత కూడా భూమి ఆక్రమణలు, ఇసుక మాఫియాలో భాగస్వామ్యం, ప్రజా భూములపై అక్రమంగా కబ్జాలు వంటి కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. ఇతడు భారీగా సంపాదించిన అక్రమ ధనాన్ని ఉపయోగించి అమాయక ప్రజలను ప్రలోభపెట్టి, వారిపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగా ఎంతోమంది అమాయకులు అన్యాయంగా నష్టపోతున్నారు. గ్రామంలో భయం వాతావరణం ఏర్పడింది. స్థానిక యువత, రైతులు, మరియు పౌరహక్కుల కార్యకర్తలు ఆయనపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ అంశంపై పోలీస్ శాఖ, ఏసీబీ , సిఐడి, మానవ హక్కుల సంఘాలు విచారణ చేసి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

**ప్రజల ప్రశ్న:**

ఒకసారి శిక్ష అనుభవించిన వ్యక్తి మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకోవచ్చా
ఆలూరు గ్రామస్తుడు :ఆలూరు ప్రసాద్ రెడ్డి, గ్రామ ప్రజలు

## పింఛన్ పంపిణీ కార్యక్రమం



అనంతపురం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్న ఆదేశాల మేరా రుద్రంపేట పంచాయతీ పంతుల కాలనీ పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జయరాం నాయక్

## మోదీ వారసుడిపై చర్చ అవసరమా?

డెబ్బైతొమ్మిదేళ్ల ట్రంప్ ఉదయాన్నే ఏ ట్వీట్ చేస్తారా అని ప్రపంచమంతా ఎదురు చూస్తుందని, కొద్ది పదాల్లో ఆయన వెల్లడించే అభిప్రాయాలు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు, ప్రభుత్వాల విధానాలనూ ప్రభావితం చేస్తున్నాయని విదేశాంగ వ్యవహారాల నిపుణుడు ఒకరు వ్యాఖ్యానించారు. పెద్ద నోట్ల రద్దును ప్రకటించి అరగంటలో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసిన, వ్యవస్థలపై పట్టుబిగించిన నరేంద్రమోదీకి వచ్చే సెప్టెంబర్‌లో 75 ఏళ్లు నిండనున్నాయి. పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా కనిపించే మోదీ గురించి తెలియని భారతీయుడు ఇప్పుడు ఈ దేశంలో ఎక్కడా ఉండడు. అయిదుసార్లు రష్యా అధ్యక్షుడుగా గెలిచిన 74 ఏళ్ల పుతిన్ వర్తమాన ప్రపంచ శక్తిమంతమైన నాయకుల్లో ఒకరు. 75 సంవత్సరాలు ఇప్పటికే నిండిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవాళ క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వ విధానాలే దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయని, 70 సంవత్సరాల వయసులో ప్రధాని అయిన పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయాలని నిర్ణయించకపోతే ఇవాళ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉండేది కాదని మంగళవారం చంద్రబాబు ఢిల్లీలో పీవీ స్మారకోపన్యాసం వెలువరిస్తూ చెప్పారు. దేశ రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేందుకు నాయకుల వయసుతో నిమిత్తం ఉండదని, ప్రజల అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగా నాయకులు క్రియాశీలంగా ఉన్నంతకాలం వారు తమ రాజకీయ జీవితంలో కొనసాగుతూనే ఉంటారని చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజా జీవనంలో ఉన్నవారు 75 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఇతరులకు అవకాశం కల్పించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ ఇటీవల అన్నమాటలు తీవ్ర చర్చను ఎందుకు ప్రేరేపిస్తున్నాయి? రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అంటే బీజేపీ మాతృసంస్థ. బీజేపీలో ఉన్న అగ్రనాయకులంతా 'సంఘ్' నుంచి వచ్చినవారే. 'ఒక్కసారి స్వయం సేవకుడైతే జీవితాంతం స్వయం సేవకుడే' అని దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి సగర్వంగా ప్రకటించారు. గత ఏప్రిల్ తుదినాళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లినప్పుడు స్వయం సేవకులను ఉద్దేశించి మాట్లాడుతూ 'మనం..' అనే పదాన్ని ఉపయోగించారు. తాను స్వయం సేవకుడిని కాదని మోదీ ఎప్పుడూ అనలేదు.ఇంతకూ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై చర్చిస్తున్నది ఎవరు అన్నది ప్రధానం. భాగవత్ అలా ప్రకటించగానే కాంగ్రెస్ నేతలు సంబరపడిపోయారు. తన మనుగడకు మోదీ ఎంత ప్రమాదకరమో కాంగ్రెస్ భావిస్తున్నందువల్లే ఆ పార్టీ నాయకులు సంబరాన్ని ప్రకటించారనడంలో అతిశయోక్తి లేదు. 2014లో మోదీ ప్రధానిగా ఎన్నికైనప్పటి నుంచీ కాంగ్రెస్ జీవన్మరణ సంఘర్షణ చేస్తూనే ఉన్నది. ఒకో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతూ వస్తోంది. మోదీని ఢీకొనడానికి బలమైన రాజకీయ కార్యాచరణ ఎలా నిర్మించాలా అన్న విషయం కాంగ్రెస్ నేతలకు అంతుపట్టడం లేదు. మోదీనే కాదు, ఆయన మూలంగా విస్తరిస్తోన్న భావజాలాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ భావజాలం కాంగ్రెస్ కానీ, ఇతర ప్రతిపక్షాలు కానీ, వామపక్ష మేధావులు కానీ ఇంకా సమకూర్చుకోవాల్సి ఉన్నది. అందువల్ల తాము ఓడించలేని మోదీని సంఘ్ పరివార్ పక్కకు తప్పిస్తుందని ఆశపడడంలో అర్థం లేదు. మోదీ ఉన్నా, లేకపోయినా మోదీ ఒక మహాశక్తిగా రూపొందడానికి కారణమైన భావజాలాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు శక్తులు ఎలా ఎదుర్కోగలవా అని సామాజిక విశ్లేషకులు ఆలోచిస్తున్నారు. 82 ఏళ్లు నిండిన మల్లికార్జున

# పీ4 పై ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం.

పీ4 ద్వారా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి.

ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం %-% మంత్రి సత్యకుమార్.

ఆరోగ్య రంగంలో పీ4 మార్గదర్శక మోడల్ %-% మంత్రి అభిప్రాయం.

క్షేత్ర స్థాయి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోండి %-% మంత్రి ఆదేశం

పీ4 యాక్టివిటీకి రాజకీయాల అతీత మద్దతు అవసరం %-% పరిటాల శ్రీరామ్.

ప్రతి గడపకూ ఆరోగ్య సేవలు చేరాలి %-% చిలకం మధుసూదన్ రెడ్డి.




ధర్మవరం, **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంపై సమీక్షించేందుకు ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పలువురు ప్రభుత్వ అధికారులు, పీ4 మెంటర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ..... పీ4 అనేది కేవలం ఒక పథకం కాదు, ఇది ఆరోగ్యంపై ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్యమం. ప్రజల ఆరోగ్య సూచీలు మెరుగుపడేందుకు ఇది మార్గదర్శకంగా నిలుస్తోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయడం ద్వారా వాస్తవ సమస్యలకు సరైన పరిష్కారాలను ప్రభుత్వం అందించగలదు, అని మంత్రి అన్నారు. అలాగే, ఆరోగ్య రంగంలో సమగ్రతకు పీ4 కీలకమైన పథం. ఇది వైద్య సేవల సరఫరాకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపర్చే దిశగా తీసుకెళ్తోంది. ఇందులో రాజకీయాలకు చోటు లేదు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం, అని స్పష్టం చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...., పీఫోర్



కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమానికి రాజకీయాల అతీతంగా మద్దతు ఇవ్వాలి. స్థానిక సమస్యలను గుర్తించడంలో పీ4 మెంటర్లు అద్భుతంగా పనిచేస్తున్నారు. వారి సమీక్షల ఆధారంగా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి, అని అన్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ,,,, పీ4 అనేది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సామూహిక కృషి ఫలితం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొంతమంది ప్రాథమిక వైద్య సేవలకు దూరంగా ఉన్న పరిస్థితిని పీ4 ద్వారా అధిగమించవచ్చు. ప్రతి గడపకు ఆరోగ్య సేవలు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలి, అని సూచించారు. ఈ సమావేశంలో పీ4 మెంటర్లు వారి అనుభవాలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. స్థానికంగా తీసుకున్న చొరవల ద్వారా ఎలా మార్పు వచ్చింది, ప్రజల స్పందన ఎలా ఉందో మంత్రి తో పంచుకున్నారు. ప్రభుత్వం ఈ ఫలితాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, ధర్మవరం - మహేష్ అలకటూరు, మున్సిపల్ కమీషనర్, ధర్మవరం - ప్రమోద్ కుమార్, బత్తలపల్లి ఎంపీడీఓ - నరసింహ నాయుడు, ధర్మవరం ఎంపీడీఓ - నబీ రసూల్, (ఎంపీడీఓ సాయి మనోహర్ స్థానంలో), ముదిగుబ్బ ఎంపీడీఓ - శ్రీనివాసులు (కె. నసీమ స్థానంలో), తాడిమర్రి ఎంపీడీఓ - వెంకట రంగారావు, ధర్మవరం తహశీల్దార్, - పి ఎల్ సురేష్ బాబు, బత్తలపల్లి తహశీల్దార్, - స్వర్ణలత, ముదిగుబ్బ తహశీల్దార్, - నారాయణ స్వామి, తాడిమర్రి తహశీల్దార్ - భాస్కర్ రెడ్డి, %జవాన్హా% అకాడమీషియన్ - సురేంద్ర నాయుడు, %జవాన్హా% బృంద సభ్యులు , నియోజకవర్గ మార్గదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో మొక్కల నాటుడు, గార్డెన్ ప్రారంభంతో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అత్యవసరం.

నేటి మొక్క %-% రేపటి మెరుగైన జీవనం.

మన ధర్మవరం గార్డెన్ ప్రజలకు అంకితం.

పట్టణాన్ని పరిరక్షించేదీ, భవిష్యత్తును నిర్మించేదీ ఈ రోజు నాటిన మొక్కే.

పర్యావరణం పరిరక్షించండి %-% భవిష్యత్తును నిర్మించండి

- మంత్రి సత్య కుమార్ యాదవ్ .






ధర్మవరం,**కదిలించే వార్త/ ఆగస్టు 01:-** ధర్మవరం పట్టణాన్ని పచ్చదనంతో నింపుతూ, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలనే దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గాంధీనగర్, కాలేజ్ సర్కిల్ ప్రాంతాల్లో పర్యావరణ అనురక్త కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ సౌందర్యం, మరియు ప్రజా ఆరోగ్య సాధనకు శ్రీకారం చుట్టేలా ఈ కార్యక్రమాలు జరిగాయి. మొదట నూతనంగా గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన పార్కులో మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, నేటి చెట్టు రేపటి శ్వాస అన్న నినాదంతో ప్రజలను మొక్కల పెంపకంలో చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం, గాలి నాణ్యతను మెరుగుపరచడం, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించడం ద్వారా ధర్మవరం ప్రజలకు ఆరోగ్యంగా జీవించే వాతావరణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అలాగే విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణ మరియు సామాజిక కలయికకు అనువుగా రూపొందించిన ఈ హరిత ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌లు, మొక్కల పెంపకానికి ప్రత్యేక జోన్లు, నీడతో కూడిన సీటింగ్ ఏర్పాట్లు, అన్ని వయసులవారికి అనువైన పౌర సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పార్క్ ప్రజలకు ప్రాణవాయువు సాఫల్యాన్ని, ఆరోగ్యంగా జీవించే అవకాశాన్ని అందించడమే కాక, హరిత ధర్మవరం వైపు ముందడుగుగా నిలుస్తుందని మంత్రి తెలిపారు.



అంతేకాదు, పట్టణ సుందరీకరణకు మరో ముఖ్యమైన అడుగుగా, కాలేజ్ సర్కిల్ వద్ద నిర్మించిన మన ధర్మవరం గార్డెన్ ను మంత్రి అధికారికంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య ప్రయోజనం %-% ఈ మూడు లక్ష్యాలను ఏకకాలంలో సాధించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. మొక్కలు నాటడం అనేది కేవలం కార్యక్రమం కాదు... అది భవిష్యత్ తరాల కోసం మన బాధ్యత అని మంత్రి తన సందేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసె సుధాకర్, మహేష్ చౌదరి, ఫణి కుమార్, జనసేన నాయకులు రాజారెడ్డి, బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో త్రిముఖ పోరు.. గెలిచేది ఎవరు?




తెలంగాణలో స్థానిక సమరానికి త్వరలోనే నగారా మోగనుంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం వేగంగా మారుతున్న వేళ, ఈ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు అగ్నిపరీక్షగా మారాయి. పదేళ్ల అధికారాన్ని కోల్పోయి పూర్వవైభవం కోసం పరితపిస్తున్న బీఆర్ఎస్, అధికారంలో ఉన్నా కాసింత ప్రజా వ్యతిరేకతను సహజంగానే ఎదుర్కొంటున్న కాంగ్రెస్, కేంద్రంలో కొండంత బలమున్నా రాష్ట్రంలో పునాదుల కోసం పాకులాడుతున్న బీజేపీ.. ఈ మూడు శక్తుల మధ్య జరగబోయేది కేవలం ఎన్నిక కాదు, రాజకీయ కురుక్షేత్రం!

అందమంటే తెల్ల చర్మం కాదు..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో లాగే, తెలంగాణలో స్థానిక ఎన్నికలు కూడా హోరాహోరీగా జరగనున్నాయి. చావో రేవో అనేది తేలిపోనున్న ఈ మహా సంగ్రామంలో ఎవరి వ్యూహం ఏ స్థాయిలో ఫలిస్తుంది? ప్రజల నాడి ఎటువైపు ఉంది? అం తిమంగా స్థానిక సామ్రాజ్యాన్ని శాసించేది ఎవరో చూద్దాం..

పెట్టుబడి మోసాలతో జాగ్రత్త!

కేసీఆర్ చాణక్యం వర్సెస్ అంతర్గత కుంపట్లు

పదేళ్ల పాటు తెలంగాణను ఏకఛత్రాధిపత్యంగా ఏలిన గులాబీ దళం, అధికారం కోల్పోయాక తీవ్ర గందరగోళంలో చిక్కుకుంది. పార్టీలో వర్గపోరు తారస్థాయికి చేరిందని, కవిత లేఖ ఎపిసోడ్ వంటివి ఆ లొసుగులను బజారుకీడ్చాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ అంతర్గత కుమ్ములాటలు పార్టీని కోలుకోలేని దెబ్బతీస్తాయని ప్రత్యర్థులు భావిస్తుండగా, సరిగ్గా ఇక్కడే అధినేత కేసీఆర్ తనదైన చాణక్యం ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన గనుక పూర్తిస్థాయిలో రంగంలోకి దిగితే, సెంటి మెంట్‌తో పాటు, పాత సంక్షేమ పథకాల జ్ఞాపకాలతో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు తిరిగి పుంజుకునే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్‌పై నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ వేస్తున్న ప్రతి అడుగు ఉత్కంఠ రేపుతోంది. అయితే, సొంత ఇంటిని చక్కదిద్దుకోకుండా రణరంగంలోకి దూకితే ఫలితం ఎలా ఉంటుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

పార్లమెంట్‌లో మేధో మథన సమావేశాలు జరపాలి!

అధికారం అండ.. కలిసి వస్తుందా?

అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అసలు సవాళ్లు మొదలయ్యాయి. ముఖ్యంగా, రైతు భరోసా, రుణమాఫీ వంటి మెగా హామీల అమలులో జాప్యం జరగడం అనేది రైతన్నలలో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ఇది స్థానిక ఎన్నికల్లో గ్రామీణ ఓటు బ్యాంకుకు గండి కొట్టే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్క్ దూకుడుతో వేల ఉద్యోగ నియామకాలు చేపట్టడం ద్వారా నిరుద్యోగ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తు న్నారు. ఈ పాజిటివ్ వైబ్‌ను ఆయన ఎంతవరకు ఓట్లుగా మలుచుకోగలరు? మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పథకాలు, అధికార బలం కాంగ్రెస్‌కు శ్రీరామరక్షగా నిలుస్తాయా? లేక హామీల వైఫల్యం చివరకు శాపంగా మారుతుందా? అనేది చర్చనీయాంశం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రయాణం కత్తిమీద సాములాగే కనిపిస్తోంది. అయితే అధికారంలో ఉండటం ఆ పార్టీకి కలిసి వచ్చే అంశం. ఇది స్థానిక ఎన్నికల్లో చాలాసార్లు రుజువైంది కూడా. ఇక గ్రామానికి నిధులు రావాలంటే, పనులు కావాలంటే అధికార అభ్యర్థులను గెలిపించడం మంచిదనే అభిప్రాయం సాధా రణంగా గ్రామీణ ప్రజల్లో ఉంటుంది. ఇది అధికార పార్టీకి తప్పకుండా ప్రయోజనం చేకూరుస్తుంది.

ఆ రజక శిల్పి ఔదార్యం.. ప్రపంచానికి ఆదర్శం

కొత్త అధ్యక్షుడికి.. కఠిన సవాలే!

"ఢిల్లీలో మనదే హవా, గల్లీలో మనమెందుకు తక్కువ?" అన్నట్లుగా బీజేపీ పరిస్థితి ఉంది. కేంద్రంలో తిరుగులేని శక్తిగా ఉన్నా, రాష్ట్రంలో మాత్రం ఆశించిన స్థాయిలో పుంజుకో లేకపోతోంది. నిత్యావసరాల ధరల మంట, పెట్రోల్ బాదుడు వంటివి ప్రజలలో బీజేపీపై తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. దీనికి తోడు, పార్టీలో "బయటకు ఐక్యత రాగం, లోపల వర్గాల కుంపటి" అన్న చందంగా పరిస్థితి తయారైంది. తెలంగాణ బీజేపీకి ఇటీవలే ఎంపికయిన కొత్త అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఇది ఒక రకంగా కఠిన సవాలే.. అయితే, బలమైన క్యాడర్ ఉన్న కొన్ని ప్రాంతాలు, హిందూత్వ కార్డు, ఆపరేషన్ సిందూర్, మోడీ ఇమేజ్‌తో ఎన్నికల్లో గట్టెక్కాలని భారతీయ జనతా పార్టీ గట్టిగా ప్రయత్నిస్తోంది. కానీ, స్థానిక సమస్యలపై పోరాడకుండా, కేవలం జాతీయ అంశాలతో స్థానిక ఎన్నికల్లో నెగ్గుకు రావడం సాధ్యమేనా?

ఈ ఎన్నికలు.. జీవన్మరణ సమస్య!

ఈ స్థానిక ఎన్నికల్లో త్రిముఖ సంగ్రామం హోరాహోరీగా సాగడం ఖాయం. బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవడానికి, కాంగ్రెస్ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, బీజేపీ భవిష్యత్తుకు పునాది వేసుకోవడానికి ఈ ఎన్నికలను జీవన్మరణ సమస్యగా చూస్తున్నాయి. పార్టీల వ్యూహాలు, నేతల మాటల గారడీ ఎలా ఉన్నా, అంతిమంగా ప్రజా తీర్పే శిరోధార్యం. ఈ స్థానిక సమరం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఒక సెమీ ఫైనల్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్దేశించే ఈ కురుక్షేత్రంలో విజేత ఎవరో తేలాలంటే, ఫలితాల వరకు వేచి చూడాల్సిందే!

# ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ నందు విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు దారుణం

## విద్యార్థి విభాగం చేపట్టిన సంక్షేమ హాస్టల్ల బాట





కడప **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ నందు విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు చాలా దారుణంగా ఉన్నాయని విద్యార్థి విభాగం చేపట్టిన సంక్షేమ హాస్టల్లో బాట భాగంగా కడప కలెక్టర్ ఆఫీస్ నందు పరిపాలన అధికారి విజయ్ కుమార్ ని కలిసి వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సాయి దత్త వినతి పత్రం ఇచ్చారు. శుక్రవారం మిస్ సందర్భంగా ఈ ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి హాస్టల్ లలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించి అదేవిదంగా ప్రకాష్ నగర్ లో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రభుత్వ హాస్టల్స్ నందు విద్యార్థులకు ప్రభుత్వం కలిపించే సౌకర్యాలు చాలా అంటే చాలా దారుణం గా ఉన్నాయి.ఎస్సీ,ఎస్టీ హాస్టల్ నుందు కనీసం వారికి పెట్టె ఆహారం లో పురుగులు వస్తున్నాయి. వారికి చికెన్ పెట్టవలసిన దానికంటే చాలా దారుణం గా పెడుతున్నారు. వారి యొక్క గధులలో వర్షం వస్తే నీరు కారడం, కిటికీలకు గ్లాస్ లు లేవు, అక్కడ ఉన్నటువంటి విద్యరులకు విషజ్వరాలు వస్తున్నాయి. అదే విధంగా బీసీ హాస్టల్ నందు కరెంటు బోర్డులు విద్యార్థులకు చాలా ప్రమాదకరం గా ఉన్నాయి. చాలా బాత్రూం లకు డోర్ లు కూడ లేవు, బీసీ హాస్టల్ యొక్క ప్రహరీ గోడ సైతం పడిపోయి చిన్న పాటి వర్షం వస్తే విద్యార్థుల గధులలో కి నీరు ప్రవేశించి పాములు వంటి విష పురుగులు విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి జిల్లా కలెక్టర్, అధికారులు తక్షణమే ఈ యొక్క సమస్యల పైన మీ యొక్క ఉన్నత అధికారులకు చెప్పి విద్యార్థులకు పరిష్కారం చేసి నాయ్యం చేయాలని కడప జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త కోరారు.ఈ కార్యక్రమం లో కడప జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు శివరాం, ఎస్సీ విభాగం నాయకులు వినోద్, విద్యార్థి విభాగం నాయకులు కడప నగర అధ్యక్షులు శివ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ మంచాల, కడప నగర ఉపాధ్యక్షులు షేక్ జబ్బార్, కడప నగర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ,దినకర్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 01:** పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) గారి ఆదేశాల మేరకు మదూరు గ్రామం ఎస్సి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళి ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ తొండూరు మండల పరిశీలకులు మా రెడ్డి జయభరత్ రెడ్డి తొండూరు మండల అధ్యక్షులు వెన్నపూస శివ మోహన్ రెడ్డి గారి ఆదేశాల లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా ఉన్నారు. గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్న వారికైనా జీతాలు కొంచెం లేటుగా పడతాయేమో గాని పింఛన్ తీసుకుంటున్న వారికి మాత్రం కచ్చితంగా ఒకటి వ తేదీనే పింఛన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు కి వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నవారు. కృతజ్ఞతలు తెలిపారు ఒక నెల 1వ తేదీ ఆదివారం వస్తే గనుక ముందు రోజు 31వ తారీకు శనివారమే ఇస్తున్నారు. అని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదూరు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాధక ద్రవ్యాల నిర్మూలన మన అందరి భాధ్యత

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి రైల్వే కోడూరు నియోజకవర్గం చైర్మన్ ఆర్. పూర్ణ చంద్ర రాజు



రైల్వే కోడూరు **కదిలించే వార్త/ ఆగస్టు 01:** పి.వి.ఆర్ కండ్రిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గం చైర్మన్ పూర్ణ చంద్ర రాజు ఆధ్వర్యంలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ చంద్ర రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితంపై ప్రభావం చూపుతాయని అన్నారు. యువత మాదక ద్రవ్యాల ప్రభావానికి గురికాకుండా ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని పిలుపునిచ్చారు. యువత, ప్రజలందరి సహకారంతో పోరాడితేనే మాదక ద్రవ్యాల వినియోగం నివారించవచ్చునని తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గం వైస్ చైర్మన్ డి. సతీష్ కుమార్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ, తమ సామాజిక బాధ్యతను గుర్తుచేసుకొని దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ సి. ఎస్. సౌభాగ్యవతి మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని, నేడు తాము కూడా ఆయన అడుగుజాడల్లో సామాజిక సేవలో భాగంగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. యువత మత్తుకు చిత్తు కావద్దని, అలాగే సైబర్ నేరాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తుకు, సైబర్ నేరలకు భలి కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజి ముఖ్యమంత్రి ని

# మర్యాద పూర్వకంగా కలిసిన

## వైఎస్సార్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి గంటా నరహరి



పామిడి **కదిలించే వార్త/ ఆగస్టు 01:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నరసింహ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో పార్టీ స్థితిగతులు గురించి అడిగి తెలుసుకోవడమే గాక పార్టీ కోసం పని చేయండి కచ్చితంగా 2029లో అధికారంలోకి కచ్చితంగా వస్తాం ఎందుకంటే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసి కాలయాపన చేసుకున్న సంగతి అందరికీ తెలిసినదే ఎందుకంటే చంద్రబాబు అబద్ధపు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపించలేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు అనంతరం గంటా నరహరి మాట్లాడుతూ ఎవరిని అడ్డంకులు సృష్టించిన ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు పార్టీ కోసం అందరు కలిసి కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మురపాక లో నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

మురపాక కు బైపాస్ రోడ్డు నిర్మాణం కు హామీ..

మండల కేంద్రంగా చేయాలని గ్రామస్తుల వినతి..

జూనియర్ కాలేజ్ మంజూరు కు హామీ

పీ హెచ్ సీ ని 50 పడకల ఆసుపత్రి గా మార్చాలని వినతి

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

ఎస్ సి , బీసీ కమ్యూనిటీ భవనాల కోసం విజ్ఞప్తి





**కదిలించే వార్త/ ఆగస్టు 01:** నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం లావేరు మండలం మురపాక పంచాయతీ లో హాజరైన ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గారు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. మురపాక పంచాయతీ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు దోహదపడతాయి. మానవ వనరులు, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చేస్తున్న పనులు గ్రామాల్లో సాఫల్యం సాధిస్తున్నాయి. ప్రజలు చూపిస్తున్న విశ్వాసం వల్లే ఈ రీతిలో అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. అలాగే గ్రామస్థుల నుంచి వచ్చిన పలు వినతులను స్వీకరించిన ఆయన, త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో కూడా ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారానికి పాల్పడే విధంగా 'నమస్తే ఎచ్చెర్ల' కార్యక్రమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ముప్పిడి సురేష్, డి సి ఎం ఎచైర్మన్ చౌదరి అవినాష్, జల్లేపల్లి గిరిధర్, జల్లేపల్లి గిరిధర్, జల్లేపల్లి జనార్ధనరావు, ఎంపీటీసీ సురేష్,గొర్లె రాంబాబు, రాజపంతుల ప్రకాశరావు, పిన్నింటి మధుబాబు, తోటయ్య దొర కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో జరుగుతున్న సంస్కరణలు కేంద్ర మంత్రి దృష్టికి

లేఖ రూపేనా తీసుకు వెళ్లిన విజయనగరం

ఎంపీ కలిశెట్టి





కలిశెట్టి అప్పలనాయుడు
कलिशेट्टी अप्पलनायडू
APPALANAIDU KALISETTI
MEMBER OF PARLIAMENT, LOK SABHA
Vizianagaram - Andhra Pradesh
MEMBER :
• Parliamentary Standing Committee on Communication and Information Technology
• Consultative Committee on Ministry of Fisheries, Animal Husbandry and Dairying

Permanent Address :
16-7-159, 2 Main Friends Colony, JR Puram Post,
Ranasthalam Mandal, Srikakulam,
Ranasthalam - 532 407. Andhra Pradesh
Mobile : +91-9440436426, 9499400369
E-mail : kalisettibrothers@gmail.com
naidukalisetti.mp@sansad.nic.in
New Delhi :
224, Western Court Extension Building,
Janpath Road, New Delhi - 110 001

Date: 29-07-2025

To,
Shri Dharmendra Pradhan ji-
Hon'ble Union Minister for Education,
Ministry of Education
Shastri Bhawan,New Delhi

Subject:- Appreciation of Transformative Education Reforms in Andhra Pradesh under the Leadership of Hon'ble Chief Minister and State Education Minister Shri Nara Lokesh garu.

Respected Minister,

I write to bring to your kind attention the remarkable strides made by the Government of Andhra Pradesh in the field of education under the visionary leadership of our Hon'ble Chief Minister Shri N. Chandrababu Naidu Garu and the dynamic stewardship of the Hon'ble State Education Minister Shri Nara Lokesh Garu.

A recent milestone that deserves national recognition is the successful organization of the Mega Parent-Teacher Meeting (PTM) across the state, which has now earned a Guinness World Record. With the participation of over 53.4 lakh parents and teachers, and more than 1.5 crore people involved either directly or indirectly, this initiative has set a global precedent for community involvement in education.

The event not only strengthened the parent-teacher-student relationship but also showcased the government's commitment to transparency, accountability, and inclusive educational development. Hon'ble Minister Nara Lokesh Garu's decision to dedicate this achievement to our hardworking teachers has inspired great admiration and respect throughout the state.

I humbly request your kind acknowledgment and encouragement for these exemplary efforts, which could serve as a model for other states striving for educational excellence. Furthermore, I seek your continued support and collaboration from the Ministry of Education to further strengthen Andhra Pradesh's ambitious educational vision.

With kind regards,

Yours sincerely,

(Kalisetti Appalanaidu)

రణస్థలం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు వారి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో గత సంవత్సరం కాలంలో పెను సంచలమైన పరివర్తనాత్మక సంస్కరణల మార్పులు కోసం కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులుకి లేఖ రూపంలో తెలియజేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు. గత సంవత్సర కాలం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో జరిగుచున్నటువంటి పెను సంచలనమైన సంస్కరణలు, పరివర్తనాత్మక మార్పులు గూర్చి కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారికి లేఖ రూపేనా తెలియజేసారు. గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారి దార్శనిక నాయకత్వంలో మరియు గౌరవనీయ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి చురుకైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా రంగంలో సాధించిన అద్భుతమైన పురోగతిని మీ దృష్టికి తీసుకురావడానికి నేను ఈ లేఖ రూపేనా మీ దృష్టికి తీసుకురావటం జరుగుతుందని ఆ లేఖలో కలిశెట్టి పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) విజయవంతంగా నిర్వహించడం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాల్సిన ఇటీవలి మైలురాయి. ఇది ఇప్పుడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సంపాదించింది. 53 లక్షలకు పైగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా 1.5 కోట్లకు పైగా ప్రజలు పాల్గొన్న ఈ చొరవ విద్యలో సమాజ ప్రమేయానికి ప్రపంచవ్యాప్త ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు-విద్యార్థి సంబంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా, పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమగ్ర స్థాయిలో విద్యా ప్రమాణాలు అభివృద్ధికి, ప్రభుత్వం యొక్క నిబద్ధతను కూడా ప్రదర్శించింది. గౌరవనీయ మంత్రి నారా లోకేష్ గారు ఈ విజయాన్ని కష్టపడి పనిచేసే మన ఉపాధ్యాయులకు అంకితం చేయాలనే నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా గొప్ప ప్రశంసలు మరియు గౌరవాన్ని ప్రేరేపించింది. విద్యాపరంగా రాణించడానికి ప్రయత్నిస్తున్న ఇతర రాష్ట్రాలకు ఇది ఒక నమూనాగా ఉపయోగపడే ఆదర్శప్రాయమైన ప్రయత్నాలకు మీ దయ మరియు ప్రోత్సాహాన్ని నేను వినయంగా కోరుతున్నానని లేఖ ద్వారా విన్నవించుకోవటం జరిగిందన్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రతిష్టాత్మక విద్యా దృక్పథాన్ని మరింత బలోపేతం చేయడానికి విద్యా మంత్రిత్వ శాఖ నుండి మీ నిరంతర మద్దతు మరియు సహకారాన్ని కోరుకుంటున్నానని ఆ లేఖలో కలిశెట్టి కోరుతూ ప్రస్తావించారు.

# పాండూరు గ్రామ రెవిన్యూలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

-హెచ్చరిక బోర్డ్ లను సైతం లెక్కచెయ్యని భూకబ్జాదారులు

-నిద్రావస్థలో రెవిన్యూ అధికారులు

-భూకబ్జాదారులపై చర్యలు చేపట్టడంలో మీనమేషాలు

-రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న గ్రామస్తులు





వరదయ్యపాలెం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ప్రభుత్వ భూములలో ప్రవేశిస్తే కఠిన చర్యలు చేపడతామంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవిన్యూ అధికారులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన భూములు యధేచ్చగా అన్యాక్రాంతం అవుతున్నా చర్యలు చేపట్టకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్న ఘటన తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం పాండూరు రెవిన్యూలో నెలకొనిఉంది.గ్రామస్తుల సమాఛారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాండూరు రెవిన్యూ లోని సర్వే నెం.915లో 4.26 ఎకరాల కు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఈ భూముల్లో 1.70 ఎకరాలకు సంబంధించి నకలీ పట్టాలను కూడా అధికారులు రద్దు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈ భూముల్లో అక్రమంగా ప్రవేశిస్తున్న కబ్జాదారులు, రెవిన్యూ అధికారులకు తాయితాలు సమర్పించుకుని నకిలీ పట్టాలను పొందాలని ప్రయత్నిస్తున్నట్టు సమాఛారం.ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ప్రజా సామాజిక సేవలను అందించే సచివాలయం కు దారిలేకపోకుండా కబ్జాదారులు వ్యవహరించిన సంఘటనలు సమస్యగా మారినా, అప్పటి తహసిల్దారు చట్టబద్ధంగా వ్యవహరించి, విచారించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది.అయితే రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను లెక్కచేయకుండా గ్రామానికి చెందిన పలువురు ఆ భూములలో ప్రవేశించి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇలా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, దాంతో గ్రామంలో గతంలోని సమస్యలు పునరావృతమయ్య విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నా మండల రెవిన్యూలో ఏమాత్రం చలనం లేకపోగా, మండల రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా నిద్రావస్థలోకి జారుకున్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వ భూములను అక్రమంగా అన్యాక్రాంతం అవుతున్నా, చర్యలు చేపట్టడంలో రెవిన్యూ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

కలెక్టర్ ను ఆశ్రయిస్తాం

-మండల రెవిన్యూ అధికారుల తీరుపై ఫిర్యాదుకు సిద్ధం

వరదయ్యపాళెం మండలంలో ప్రభుత్వ భూములను మండల రెవిన్యూ అధికారుల ప్రోద్భలంతోనే అన్యాక్రాంతం అవుతున్నట్లు పాండూరు గ్రామవాసులు ఆరోపిస్తున్నారు.ఇక్కడ హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసి ఆరునెలలు అయినా గడవక ముందే , మళ్ళీ అదే భూముల్లో ధైర్యంగా కబ్జాలకు పాల్పడుతున్నారంటే , అధికారుల అండదండలు ఎంత వరకు ఉన్నాయో ఆలోచించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు.జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, మండల రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదు



రణస్థలం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఆంధ్రప్రదేశ్ లోఉన్న 4 లక్షలు మంది సి పి ఎస్ ఉద్యోగుల కు పాత పెన్షన్ పునరుద్దరించే వరకు నిరంతరం పోరాటం చేస్తామని ఎ పి సి పి ఎస్ ఈ ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు అన్నారు. ఇప్పటికే ఏపీసీపీఎస్ఈఎ పోరాట ఫలితం ద్వారా ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటీ సాధించుకున్నామన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా నిజాయితీ గా సమస్య కోసం పోరాటం చేస్తూ సీపీఎస్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ లైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరణ చేయాలనీ, 2003 లో నియమితులయినా ఉద్యోగులు కు 57 మెమో అమలు చేయాలనీ, వేలాది మంది సీపీఎస్ ఉద్యోగులపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని, డిఎ బకాయిలు తక్షణమే చెల్లించాలని. ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల వెన్నుపోటు దినం సెప్టెంబర్ 1 విజయవాడ గుంటూరు లో పెన్షన్ మార్చ్ బ్లాక్ షర్ట్స్ తో నిరసన ర్యాలీ కి పిలువు ఇస్తూ రణస్థలం మండల కేంద్రం లోఏపీసీపీఎస్ఈఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి ఎం ఈశ్వర్ రావు కి మండల విద్యాశాఖాధికారులు త్రినాద్ రావు,బి లావణ్య గారి చేతులు మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమం లో ఎం వి ఎస్ శేషగిరి, ఎస్ విజయ్, మార్కండేయ లు తదితరులు పాల్గొన్నారు.

# జెఆర్ పురం లో పెన్షన్ పంపిణి చేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమం లో భాగంగా రణస్థలం మండల కేంద్రం లో వితంతవులకు నూతన పెన్షన్ లను పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్). ఈ కార్యక్రమంలో చౌదరి అవినాష్ డీజీఎం శ్రీను, గురజాపు రాము,అనంత్ మహంతి, కుప్పసెట్టి లక్ష్మణరావు, నారాయణ శెట్టి శ్రీనివాసరావు దన్నాన చిరంజీవి దన్నాన మహేష్, దన్నాన లక్ష్మణరావు, జన సైనికురాలు స్వప్న జనసేన బలరాం,రమణ, తిప్పాన బాబురావు, గంగి హరి, మాతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంటుపల్లి లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



రణస్థలం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమం లో భాగంగా బంటుపల్లి పంచాయతీ లో నూతన పెన్షన్ లను పంపిణి కార్యక్రమం లో బంగారు బంటుపల్లి సర్పంచ్ శ్రీమతి శ్రీ రజనీ ఎన్ ఈ ఆర్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమెతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారితో ఎంపీ కలిశెట్టి



రణస్థలం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ప్రముఖ సినీ నటులు, హిందూపూర్ శాసన సభ్యులు, పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారు ఢిల్లీలో పార్లమెంట్ ను సందర్శించిన సందర్భంగా, విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు సహచర ఎంపీ, ప్రొటెం స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారితో కలిసి పార్లమెంట్ ఆవరణంలో మర్యాదపూర్వకంగా నందమూరి వారిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ బాలకృష్ణ గారు పార్లమెంట్ ప్రవేశం గేటు ప్రక్కన పార్కింగ్ లో ఉన్న విజయనగరం ఎంపీ గారి సైకిల్ ను చూసి , సైకిల్ వద్దకు వెళ్లి ఎంపీ గారితో మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్, వారి అలనాటి జ్ఞాపకాలు ఒక్కసారిగా గుర్తుకు వచ్చాయని, అలాగే ప్రతి తెలుగోడు ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆరోజు అన్న ఎన్టీఆర్ గారు పెట్టిన టిడిపి పార్టీ గుర్తు సైకిల్ పై పార్లమెంటుకు రావడం అనేది అభినందనీయకమన్నారు.అలాగే మన పార్టీ ప్రాముఖ్యతను భారతదేశం అంతా తెలిపే విధంగా మన పార్టీ సింబల్ సైకిల్ ను పార్లమెంట్ ప్రవేశ ద్వారం పక్కన ఒక సిగ్నిఫికెన్స్ గా ఉండటం హర్షనీయమని అభినందించారు, అలాగే పక్కన ఉన్న సహచర ఎంపీ ద్వారా రోజు పార్లమెంటుకు సైకిల్ పై వస్తున్న విషయం తెలుసుకొని ఎంపీ గారు చేస్తున్న పనిని ప్రశంసిస్తూ, పార్లమెంట్ లో మీ గళం ద్వారా మన రాష్ట్ర అభివృద్ధికి నిరింతరం ఆలోచన చేయాలని కోరుతూ ఎంపి కలిశెట్టి పనితీరు తెలుసుకొని అభినందించారు. అన్న ఎన్టీఆర్ గారి ఆశీస్సులు ఎప్పుడూ మీ పై సదా ఉంటాయని వారి అభిమానాన్ని ఎంపీ గారిపై చూపిస్తూ ఇకముందు కూడా ఇలాగే ముందుకు సాగాలని సూచించారు. సరదాగా సైకిల్ పై కూర్చుని, ఫోటోలు ఇస్తూ ఎంపీ గారితో సరదాగా కాసేపు ఢిల్లీ విషయాలపై ఆయన అనుభవాలు సంభాషించారు.

# స్పందించిన ఆర్టీసీ అధికారులు

## కదిలించే వార్త కథనానికి స్పందన



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 01:** పులివెందుల పట్టణ పరిధిలో నూతన బస్టాండ్ గ్యారేజ్ ప్రాంగణంలో మంచినీటి వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు నోచుకోలేదని కండక్టర్లు డ్రైవర్లు కలసి గురువారం కదిలించే వార్త లో తెలిపిన వార్తకు స్పందన కలిగి ఆర్టీసీ అధికారులు తక్షణమే మరమ్మత్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా కండక్టర్లు డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ లో ఏర్పడిన మంచినీటి సమస్యను ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు నిర్వహించారాని, ఇప్పుడు ప్రతి ఒక్కరు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు లేవు అని, ఆర్టీసీ అధికార సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అదేవిధంగా పత్రిక విలేకరుల సోదరులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘనంగా
# తులసిరెడ్డి జన్మ దిన వేడుకలు



వేంపల్లె .. **కదిలించే వార్త/ ఆగస్టు 01:** కాంగ్రెస్ శ్రేణుల మధ్య పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి తన 75వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ ను ఆయన చేతుల మీదుగా కట్ చేయించారు. అలాగే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు పార్టీల అతీతంగా తులసిరెడ్డికి శాలువతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంచి హృదయం గల తులసిరెడ్డి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకోవాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, డాక్టర్ సుబ్రమణ్యం, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు పూల నజీర్, పులివెందుల, లింగాల, వేంపల్లి, వేముల, చక్రాయపేట మండల శాఖల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామకృష్ణ, వెంకటేష్, రామాంజనేయ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్య శర్మ, అత్తింజేరి శ్రీనాథ్ , అమర్నాథ్ రెడ్డి,సాయి, ఉత్తన్న, జయరామిరెడ్డి, జిలానీ భాషా, రమణమ్మ, స్వజనా రెడ్డి, నాగరాజు, రమణ, రమేష్, మేదర రవి, భాస్కర్ రెడ్డి, డాక్టర్ సుబ్బా రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మోహన్ రెడ్డి,బద్రి, రవి, వేమయ్య, వేమా రాజా, వినయ్ ,కాంతమ్మ ,హన్సిక రెడ్డి, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డితో పాటు పలువురు శుభా కాంక్షలు తెలిపారు.

# మేం ఇల్లు కట్టుకోలేం !
# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన
## పెరిగిన భవన నిర్మాణ సామాగ్రి ధరలు



ఆత్మకూర్/**కదిలించే వార్త/ ఆగస్టు 01:** దేవుడు కరుణించిన పూజారి కరుణించలేదున్నట్లుగా మారింది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిస్థితి. నిరుపేదల సొంతింటి కల సహకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పథకాన్ని అమలు చేసింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంతో వారు పనులు ప్రారంభించారు. ఇదే అదునుగా భావించి కొందరు భవన నిర్మాణ సామాగ్రి వ్యాపారులు ధరలు పెంచుతున్నారని ప్రభుత్వం ఇచ్చే సొమ్ము సరిపోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ధరలు పెరిగాయి**

ఇల్లు మంజూరు కాకముందుతో పోలిస్తే ఇప్పుడు రేట్లు చాలా పెరిగాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ ధరలు తగ్గకపోతే ఇల్లు నిర్మించుకోవడం కష్టమేనని మొరపెట్టుకుంటున్నారు. అధికారులు దృష్టి సారించి ధరలు నియంత్రించాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# పిల్లల్లో నిరోధక శక్తి పెంచేందుకు
# ముర్రుపాలు తాగించాలి
## ఐసీడీఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత



వేంపల్లె **కదిలించే వార్త/ ఆగస్టు 01:** పిల్లల్లో నిరోధక శక్తిని పెంచేందుకు తల్లి యొక్క ముర్రుపాలును తాగించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత పేర్కొన్నారు. తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం మండలంలోని అలిరెడ్డిపల్లె, చింతలమడుగుపల్లె-2 గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ముర్రుపాలుపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి పాలును బిడ్డకు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించవచ్చు అన్నారు. బిడ్డకు 6 నెలలు పూర్తి అయ్యేంత వరకు తల్లి పాలునే తాగించాలని చెప్పారు. అనంతరం హైల్త్ సూపర్ వైజర్ ఫకృద్దీన్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు పట్టించడం వలన తల్లుల్లో క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా కాపాడు వచ్చు అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే పౌష్టికాహారం కూడ తీసుకొని పిల్లలకు తినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పంచాయతీ కార్యదర్శి కిషోర్ నాయుడు, విఆర్ఓ షేక్ బాదుల్లా, అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర బాలికలు, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవాలి
## గుండె నిపుణుడు డాక్టర్ శ్రావణ్ కుమార్



వేంపల్లె**కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఒత్తిడి అనేది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది కాబట్టి విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు యోగా, ధ్యానం లేదా ఇతర ఒత్తిడి తగ్గించే పద్ధతులను అనుసరించడం మంచిదని గుండె జబ్బుల నిపుణుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విద్యార్థులకు గుండె జబ్బులపై కడపకు చెందిన వేదాంత ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే గుండె పోటు వచ్చిన వ్యక్తికి సిపిఆర్, లైఫ్ సపోర్ట్ విధానంపై డెమో ద్వారా విద్యార్థులతో చేయించి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె జబ్బులను ముందుగానే గుర్తించడానికి రెగ్యులర్ హెల్త్ చెకప్ లు చేయించుకోవడం చాలా ముఖ్యం అన్నారు. ప్రస్తుతం చిన్న వయస్సు వారికి కూడ గుండె జబ్బులు సోకి మృత్యువాత పడుతున్నారని చెప్పారు. గుండె జబ్బులు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. ఆకస్మతుగా వ్యక్తి పడిపోతే చదునైనా నెలపై పడుకోపెట్టి పల్స్ చెక్ చేసి వెంటనే సిపిఆర్ చేయాలని కోరారు. అనంతరం వైద్యులైన డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా లను ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డీన్ రమేష్ కైలాష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తీ, పిఆర్ ఓ తిరుపతి రెడ్డి, ఆర్కేవ్యాలీ వైద్యులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముత్యపు కవచంలో దర్శనమిచ్చిన వాసవి మాత



వేంపల్లె **కదిలించే వార్త/ ఆగస్టు 01:** స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముత్యపు కవచంలో వాసవి మాతా దర్శనం ఇచ్చింది. శ్రావణమాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వాసవి మాతకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అలకరణ చేపట్టారు. అలాగే ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తి అమ్మవారిని ముత్యపు కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే మహిళలు కుంకుమ పూజ, వాసవి అష్టోత్తరం, లక్ష్మీ అష్టోత్తరం పఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువ సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, అవోపా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు మృధుల, హేమలత,కళావతి,వరలక్ష్మి,కవిత, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 3న ఇడుపులపాయ ట్రిపుల్
# ఐటీలో యోగాసన ఛాంపియన్ షిప్



వేంపల్లె **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో 3వ తేదిన జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ -2025 పోటిలు నిర్వహించినట్లు వైఎస్ఎస్ ఎపి ప్రెసిడెంట్ రాధిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్కేవ్యాలీ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో జిల్లా స్థాయిలో జరిగే యోగాసన ఛాంపియన్ షిప్ పోటిల్లో ప్రతిభ చూపే యువతకు రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ పోటిల్లో అడుగు పెట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టే యోగాసన పోటిల్లో యువతలో శారీరక దారుఢ్యం, మానసిక శాంతి, శ్రమశీలతను పెంపొందించడమే కాకుండా, యోగాసనాల్లో వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తాయాని చెప్పారు. పోటీల్లో ప్రతిభ చూపిన యువతకు అథ్లెట్లు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని చెప్పారు. కడప జిల్లాలోని యోగా క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు యోగాసన ఛాంపియన్ షిప్ పోటిలు గొప్ప వేదిక అన్నారు. కాబట్టి పోటిల్లో పాల్గొన్నేందుకు ఆసక్తి ఉన్న యువత ముందుగానే పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పేరు నమోదు కోసం 99592 59211, 99636 28927 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఆర్ ఎస్ ఆర్ క్రికెట్ అకాడమీ భూమి పూజ



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 01:** యువ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమి ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కడప నగరం ఎర్రముక్కపల్లె లో ఏర్పాటు చేస్తున్న ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమికి శ్రీనివాసులురెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప యువతలో క్రీడా చైతన్యానికి ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమి కొత్త నడక నేర్పిస్తుందన్నారు. నెలరోజుల్లో ఈ క్రికెట్ అకాడమి క్రీడాకారులకు అందుబాటులోకి రాగలదని తెలిపారు. క్రికెట్‌తోపాటు ఇతర క్రీడల్లో యువత రాణించేందుకు ఈ అకాడమిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమి చైర్మన్ రెడ్డెప్పగారి శ్రావణ్‌రాజు, 19వ డివిజన్ ఇన్‌ఛార్జి రంజిత్, ఎల్.మోహన్, కర్నాటి అమర్‌నాథరెడ్డి, పాలకొండ్రాయస్వామి ఆలయ చైర్మన్ రెడ్డెయ్య, ఉదయ్, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట నియోజకవర్గం
# ఒంటిమిట్ట టిడిపి జడ్పిటిసి సంచలనం
## టిడిపి యువ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఒంటిమిట్ట మండలం టిడిపి యువ నాయకులు మేడ విజయ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పిటిసి ఉపఎన్నికల నామినేషన్ వేసి వెంకట్రమణ నాయుడు వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మేడ విజయ శేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం లోని ఒంటిమిట్ట మండలం టిడిపి జడ్పిటిసిని స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. రాజంపేటలో వైసిపి పార్టీని కూకటి వేర్లతో పెకలిస్తామన్నారు. ఒంటిమిట్ట లో జడ్పిటిసిని టిడిపి పార్టీ నాయకులు విజయ దుందుభి మ్రోగిస్తామన్నారు. టిడిపి నాయకులు అందర్నీ కలుపుకొని అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మిశెట్టికి" కీర్తిరత్న"కలికి తురాయి
## హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయితకు పురస్కారం..



వల్లూరు **కదిలించే వార్త/ ఆగస్టు 01:** మైదుకూరు పట్టణం సాయినాథపురం కు చెందిన రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి శెట్టి రమేష్ కు కీర్తి రత్న పురస్కారం హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు అందజేయనున్నట్లు రమేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఆగస్టు మూడవ తేది హైదరాబాద్ లకిడికపూల్ బిర్లా ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో రచయిత పురస్కారాన్నిస్వీకరించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో రచయిత మాట్లాడుతూ రాసిన ఎన్నో వ్యాసాలు అన్ని ప్రముఖ దినపత్రికలలో ప్రచురితమయ్యాయన్నారు. కరోనా కాలం (2020) నుంచి ఇప్పటికీ ఎన్నో వీర ఘల్లులు, శాసనాలు, శిధిలావస్థలో ఉన్న చారిత్రక కట్టడాలు, ఆలయాల పై పరిశోధనలు విస్తృతంగా చేస్తున్నట్లు తెలిపారు. సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సాహిత్య , పరిశోధనలపై చేస్తున్న విస్తృతమైన కృషిని హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ గుర్తించి ఈ పురస్కారాలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. పురస్కారం రావడం పట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు, బంధువులు, మైదుకూరు పుర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..

# నిరుపేద మహిళకు కానిస్టేబుల్ జాబ్
## - ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 01:** పులివెందుల పట్టణంలోని వెంకటాపురం కాలనీలో నివాసముంటున్న పచ్చి పచ్చి టెంకాయలను అమ్ముకుని జీవనం సాగిస్తున్న సాకే నాగార్జున, నాగేశ్వరి దంపతుల కుమార్తె సాకే నీరజకు పోలీసు కానిస్టేబుల్ జాబ్ వరించింది. శుక్రవారం వెలువడిన పోలీసు కానిస్టేబుల్స్ ఫలితాలలో నీరజ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ఈమె పులివెందుల వైఎస్వీఆర్ఎం బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ, లయోలా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసి ఎంబీఏ చేయాలనుకుంది. తనకు పోలీసు ఉద్యోగంపట్ల మక్కువ ఉండటంతో అందుకోసం ప్రతిరోజు ఎంతో కష్టపడేది. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి నీరజ కచ్చితంగా పోలీసు శాఖలో జాబ్ సాధించాలని కష్టపడి చదివింది. ఎస్ఐ పోస్టుకు పరీక్ష రాయగా, ఒక్క మార్కులో చేజారిపోయింది. తన పట్టుదల వీడకుండా కానిస్టేబుల్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి 103 మార్కులు సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కైవసం చేసుకుంది. ఈమె తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లల సంతానం కావడంతో పెద్దమ్మాయికి వివాహం కాగా, రెండవ అమ్మాయి నీరజ పోలీసు ఉద్యోగం సాధించింది. మూడవ అమ్మాయి డిగ్రీ చదువుతోంది. ఆడపిల్లలను మగపిల్లల మాదిరిగా చూసుకుంటూ తమ స్థోమత పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలనుకున్నారు. తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి నీరజ పట్టుదలతో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించింది. నీరజ ఉద్యోగం సాధించడంపట్ల తల్లిదండ్రులతోపాటు పలువురు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# షాందసాని ఫౌండేషన్
# నిరుపేదలకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ




పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 01:** పులివెందుల మండలం, కనంపల్లి గ్రామం లోని పేద కుటుంబా లకు టార్పాలిన్ పట్టాలు షాందసాని ఫౌండేషన్ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం కనంపల్లి గ్రామం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు బండారు రాజు,రామాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం
## - భవిష్యత్ సహకారం కోసం పూర్వ విద్యార్థుల నెట్వర్క్ ప్రారంభం



శ్రీ సిటీ **కదిలించే వార్త/ ఆగస్టు 01:**ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ 9వ స్నాతకోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాల ఆవరణలో 2025 పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. అసోసియేట్ డీన్ (పూర్వ విద్యార్థి) ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత గ్రాడ్యుయేట్లు, మునుపటి బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు, డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంవి కార్తికేయన్, ఇంకా రిజిస్ట్రార్, డీన్ సహా అధ్యాపక బృందం పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులను అభినందిస్తూ, కళాశాలతో అనుబంధాన్ని కొనసాగించాలని ప్రోత్సహించారు. ఈ సమావేశం గ్రాడ్యుయేట్లు మెంటర్‌లతో అనుబంధాన్ని, జ్ఞాపకాలను పంచుకోవడానికి మరియు జూనియర్‌లతో ఇష్టాగోష్టిగా గడపడానికి మధురానుభూతిని మిగిల్చింది. ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ కమ్యూనిటీ స్ఫూర్తిని హైలైట్ చేస్తూ పలువురు పూర్వ విద్యార్థులు వ్యక్తిగతంగా, వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేకాంశంగా ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ పూర్వ విద్యార్థుల నెట్వర్క్ ను ప్రారంభించారు. ఇందులో 2025 వరకు, ప్రతి బ్యాచ్ నుండి ఇద్దరు ప్రతినిధులను (పూర్వ విద్యార్థులు) కళాశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి మరియు విద్యావేత్తలు, పరిశోధనలు, పరిశ్రమలలో సహకారాన్ని ప్రోత్సహించడానికి నియమించారు.ఇంకా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, విందు, ఫోటో సెషన్ లతో సమావేశం ఎంతో వేడుకగా ముగిసింది.

# లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి..
# సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలి
## లింగ నిర్ధారణకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేయండి
## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




పుట్టపర్తి, **కదిలించే వార్త/ ఆగస్టు 01:** లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షత న పిసిపీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ... బాలల లింగ నిష్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలు చేయడం.. ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తుంటే పూర్తి ఆధారాలతో తెలియచేయాలన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.. కఠిన శిక్షను అమలు చేయాలన్నారు. అలాగే ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూన హత్యలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా.. అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, బ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పిసిపీఎన్డిటీ చట్టం ప్రకారం ప్రతి స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి స్కానింగ్‌కు సంబంధించి పూర్తి డాక్యుమెంటేషన్ ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. ఎస్. ఫిరోజా బేగం, మహిళ డిఎస్పీ ఆదినారాయణ, ఐ సి డి ఎస్ పిడి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు అధికారులు,పాల్గొన్నారు.

# ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి మెరుగుపరచాలి.
## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ౨-





పుట్టపర్తి **కదిలించే వార్త/ ఆగస్టు 01:**జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి, నాణ్యతను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో డిస్టిక్ క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పనితీరు, వాటిని ఎలా అభివృద్ధి చేయాలని అందరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పరిమాణాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలని వారి వారి అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జాతీయ నాణ్యత పరిమాణాలను అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను, కన్స్ట్రక్షన్ లోని ఆస్పత్రుల పరిమితిని వాటికి కావలసిన స్థితిగతులను చర్చించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కేంద్రము సర్టిఫై చేసిన ఆసుపత్రులు ఎన్ జి ఏ ఎస్, లక్ష్యం సర్టిఫై అయినా ఆసుపత్రులకు ఏరియా ఆసుపత్రి కదిరి, హిందూపూర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్,( సబ్ సెంటర్స్) కి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 26 ఆసుపత్రులు, డి సి హెచ్ ఎస్ పరిధిలో 2 ఆసుపత్రులకు అవార్డులు ఇవ్వడం జరిగింది. అలాగే కార్యక్రమంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గోడ పత్రాన్ని కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజా బేగం, డి సి హెచ్ ఎస్, అవార్డులు పొందిన డాక్టర్లు, ఎమ్మెల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు, హాస్పటల్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ పై సమావేశం





అనంతపురం, **కదిలించే వార్త/ ఆగస్టు 01:** ఎన్నికల సంఘం నిబంధనలు, ఆదేశానుసారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నూతనంగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ(రేషనలైజేషన్ )ప్రక్రియ జరిగినట్లు జిల్లా రెవెన్యూ అధికారి మలోలా తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలప్రతినిధులతో సమావేశం నిర్వహించి పలు అంశాలనుడిఆర్ఓవెల్లడించారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. నారాయణస్వామి(తెలుగుదేశం) ఈశ్వర ప్రసాద్ (బిజెపి) కిరణ్ కుమార్ (జనసేన ) ఇమామ్ వలి (ఐ ఎన్ సి) బాల రంగయ్య (సిపిఎం) అమర్నాథ్రెడ్డి(వైయస్సార్సీపి) మసూద్ వలి ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గతంలో ఈ విషయమైనియోజకవర్గస్థాయిలో ఆయా ఎన్నికల రిటర్నింగ్ అధికారులఆధ్వర్యంలో గుర్తింపు పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ పై చర్చించి నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లన్నియు ప్రభుత్వభవనాల్లోనే ఉన్నట్లు తెలిపారు. అంతేగాక ముందస్తు చర్యలు తీసుకొని ఎన్నికల సమయంలో ఓటరు ప్రజానీకానికి అనువైనవిగా వాటిని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 2 కిలోమీటర్ల పరిధిలో వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని దీనికిసంబంధించినియోజకవర్గ స్థాయిలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులకు కొత్త పోలింగ్ స్టేషన్ల వివరాలు అందించి వాటిపై సూచనలు, సలహాలు, అభ్యంతరాలను తెలుపవలసిందిగా కోరుతూ చర్చించిజాబితానుపరిశీలనార్థం అందజేయడం జరిగిందని, వారి నుండి సానుకూలత వచ్చిన తర్వాత జిల్లాస్థాయిలో తుది జాబితా వివరాలను తెలియజేయడం జరిగిందని డిఆర్ఓ తెలిపారు. ప్రస్తుతం ఈ తుది జాబితాను ఆంధ్రప్రదేశ్ సి.ఈ.ఓ.వారికి ఆమోదం కొరకుసమర్పించడం జరుగుతుందని డి ఆర్ ఓ స్పష్టం చేశారు. దివరకు ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలో 1200 మంది ఓటర్ల జనాభా కలిగి ఉంటే ప్రస్తుతం 1200పైగాఓటర్లు కలిగిన ప్రాంతాల్లో ఈ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి గతంలో 2226 పోలింగ్ స్టేషన్లు కాగానూతనంగా 330 ఏర్పాటు చేయడంతో మొత్తం 2556 పోలింగ్ స్టేషన్ లను హేతుబద్ధీకరణ చేసినట్లు డిఆర్ఓ మలోలా తెలిపారు. ఈ సమావేశంలోఅనంతపురం ఈ ఆర్ ఓ కేశవ నాయుడు, ఉరవకొండ తిప్పే నాయక్, తాడిపత్రి రమేష్ రెడ్డి, సింగనమల మల్లికార్జున, రాప్తాడు ఈ ఆర్ ఓ రామ్మోహన్ , కలెక్టరేట్ కోఆర్డినేషన్ తహసిల్దార్ యోగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, ఎస్ .ఎ. శ్యాముల్ బెంజిమెన్, ఆయా నియోజకవర్గాల ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
శనివారం- 02 - ఆగస్టు - 2025

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో ఏర్పాట్లు పూర్తి చేస్తాం

### వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ








అనంతపురం, **కదిలించే వార్త/ ఆగస్టు 01:** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. శుక్రవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల ఏర్పాటుపై రాష్ట్రంలోని గుంటూరు, వైజాక్, రాజమండ్రి, ఎన్టీఆర్, అనంతపురం, తిరుపతి జిల్లాల జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి ఐటి సెక్రటరీ భాస్కర్ కాటమనేని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. - అనంతపురం నగరంలోని ఇంచార్జి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. - ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో అవసరమైన పోస్టుల నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ గురించి పరిశ్రమలు, విద్యాసంస్థలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. - ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలి

### - : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, **కదిలించే వార్త/ ఆగస్టు 01:** రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణంలో నిత్యవసర సరకుల పంపిణీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించాలన్నారు. రేషన్ షాపుల ముందు పట్టికలో ధరల వివరాలను రాయాలని, స్టాక్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని కార్డుదారులకు సూచించారు. బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అంటూ ఆరా తీశారు. మీ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు ఎన్ని కేజీల బియ్యం వస్తుంది, తదితర వివరాలను కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్డుదారులు మాట్లాడుతూ తమకు రేషన్ షాపుల ద్వారా పప్పును అందజేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, విఆర్ఓ రామాంజనేయులు, డీలర్, కార్డుదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన ట్రైని ఎస్సైగా నారాయణ రెడ్డి...



కనేకల్ **కదిలించే వార్త/ ఆగస్టు 01:** స్థానిక పోలీస్ స్టేషన్లో ట్రైని ఎస్సైగా నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు కడప జిల్లాకు చెందిన నారాయణ రెడ్డి 2024 - 25 కు బ్యాచ్ కు చెందిన 5 నెలల పాటు ట్రైన్ ఎస్సైగా శిక్షణ పొందన్నారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే విధానంలో ప్రజలతో వ్యవహరించే తీరు కేసు నమోదు దర్యాప్తు తదితర అంశాలపై శిక్షణ తీసుకునేందుకు కనేకల్ పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ .ఎస్సై నాగమధు. తెలిపారు

# సజావుగా పెన్షన్లను పంపిణీ చేయాలి

### - : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

### - : నగరంలోని నవోదయ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్



అనంతపురం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** - ఎన్టీఆర్ భరోసా పథకం కింద సజావుగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. ముందుగా కే.ఉమాదేవి అనే లబ్ధిదారురాలికి 4 వేల రూపాయల వీడో పెన్షన్ ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ అందించారు. అనంతరం గురుశాంతప్ప అనే లబ్ధిదారుడికి 4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్ ను అందజేశారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందజేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద అత్యంత ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయాలని అధికారులను, సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, తహసిల్దార్ హరికుమార్, స్థానిక నాయకులు బుగ్గయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన మంజూరైన పింఛన్లు అందజేసిన తెలుగుదేశం కార్యకర్తలు...



కనేకల్ **కదిలించే వార్త/ ఆగస్టు 01:** రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు. కనేకల్ మండలంలోని రాంనగర్ కొత్తకోటలోని ఉదయమే తెలుగుదేశం కార్యకర్తలు వారి వారి ఇళ్ళ దగ్గరికు వెళ్లి నూతనంగా మంజూరైన వితంతువు పింఛన్ కి అర్హులు అయిన వారికి స్వయంగా వెళ్లి కార్యకర్తలే పింఛన్ అందించడం జరిగింది, మండలంలోని అన్ని గ్రామంలో కూడా ఎన్టీఆర్ పెన్షన్ బరోసా పథకం కింద నూతనంగా మంజూరు అయినా వితంతు పింఛు నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో .తెలుగుదేశం క్లస్టర్ ఆనంద్ రాజులు. మండల కన్వీనర్ లాలెప్ప. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 100శాతం పూర్తి

101010 నివాసాల వద్దకు నేరుగా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించిన టిడిపి నాయకులు

పార్లమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన అనంతపురం నియోజకవర్గం

పార్టీ శ్రేణులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

మనం ప్రజలకు మరింత మంచి చేసేలా పని చేద్దామని పిలుపు




అనంతపురం అర్బన్,**కదిలించే వార్త/ ఆగస్టు 01:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోకవర్గంలో వందశాతం పూర్తైంది. అనంతపురం పార్లమెంట్ లోనే అర్బన్ నియోజకవర్గం తొలి స్థానంలో నిలిచింది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గంలో ఒక లక్షా వెయ్యి పది 101010 ఇళ్ల వద్దకు టీడీపీ నాయకులు కార్యకర్తలు నేరుగా వెళ్లారు. ఆ ఇంటి సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి రిజిస్ట్రేషన్ కూడా చేశారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయడానికి కష్టపడిన క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ ఇన్ ఛార్జ్ లను, అనుబంధ కమిటీల నాయకులను, కుటుంబ సాధికార సారథులు, టిడిపి నాయకులు, కార్యకర్తలను అభినందించారు. నెల రోజుల పాటు నాయకులంతా తనతో పాటు ప్రజల మధ్యనే ఉండి..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. వైసీపీ నాయకుల విషప్రచారాన్ని, కుట్రలను ఎదుర్కొంటూ టిడిపి శ్రేణులు ముందుకు కదిలారన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం రోజు చెప్పిన విధంగా అనంతపురం పార్లమెంట్ లో మనం అగ్రస్థానంలో నిలిపాన్నారు. ఏడాది పాలన పై అన్ని చోట్ల మనకు మంచి స్పందన వచ్చిందని.. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా ప్రజలు చెప్పారన్నారు. వీటి పరిష్కారానికి నాతో పాటు టిడిపి నాయకులంతా కృషి చేద్దామన్నారు. ప్రజలకు మనం మరింత మంచి చేసేలా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు ఓట్లు వేశారని.. వారికి మనం బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

# వన్ స్టాప్ కార్యాలయాన్ని సందర్శించిన స్టేట్ మహిళా కమిషన్ మెంబర్






కడప **కదిలించే వార్త/ ఆగస్టు 01:** స్టేట్ మహిళా కమిషన్ మెంబెర్ శ్రీమతి డా. రోఖియ బేగం 1 వ తేదిన శుక్రవారం వన్ స్టాప్ సెంటర్ కార్యాలయము ను సందర్శించారు.ఆ కార్యాలయము లో వునటువంటి స్టాఫ్ తో కేసులు గురించి చర్చించారు .వన్ స్టాప్ సెంటర్ లో వసతి పొందుతునటువంటి వారితో మాట్లాడి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది.ఆ కార్యాలయములో వున్నా రిజి స్టర్స్ అన్నిటిని పరిశీలించారు.ఈ కార్యక్రమమం లో సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి.ఎన్ . అశ్వని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ కేంద్ర బృందం సమావేశం



పుట్టపర్తి **కదిలించే వార్త/ ఆగస్టు 01:**గ్రామీణ అభివృద్ధి పనులపై కేంద్ర బృందం సూచించిన చిన్నపాటి లోటుపాట్లను పూర్తిచేసేందుకు వెంటనే సవరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ కేంద్ర బృందం సమావేశం అయ్యారు. ఈ బృందం జిల్లాలో గత నెల 25వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు వివిధ మండలాలలో పర్యటించింది. ఈ సందర్భంగా కేంద్ర బృందం ప్రతినిధి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పి ఎం ఏ వై- జి, ఎన్ ఎస్ ఏ పి, ఎన్ ఆర్ ఎల్ ఎం( ఎస్ ఈ ఆర్ పి), ఐడబ్ల్యుపి (పీఎం కే ఎస్ వై), ఎస్వి అమిత్వ, ఆర్ ఎస్ ఈ టి ఐ, డిదియు-జి కె వై సీడప్ రామగిరి, పీఆర్ అండ్ పీఆర్ఐఎస్ పర్యటనలో మండలాలలో పరిశీలించడం జరిగిందన్నారు. అన్ని పథకాలు బాగా అమలవుతున్నాయని చిన్నపాటి లోటు పాట్లు గమనించడం అయిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ బృందం సభ్యులు చెప్పిన సూచనలను అమలు చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సమావేశంలో కేంద్ర బృంద సభ్యులు దయాకర్ రెడ్డి, చూడ మణి రెడ్డి, డ్వామా పిడి, జిల్లా పంచాయతీ అధికారి సమత, గ్రౌండ్ వాటర్ డిడి రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, సర్వే ల్యాండ్ ఏడి తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ జ్వరాలకు సంబంధించి ప్రకటన



అనంతపురం **కదిలించే వార్త/ ఆగస్టు 01:** అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల వేసవి సెలవుల తర్వాత జూలై 21న తిరిగి ప్రారంభించబడింది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సీనియర్ విద్యార్థులు విశ్వవిద్యాలయానికి రిపోర్ట్ చేశారు. హాస్టల్లో ఉంటున్న సీనియర్ విద్యార్థులు 223 మంది బాలురు, 273 మంది బాలికలు. వీరిలో మరికొందరు ఇంకా రిపోర్ట్ చేయాల్సి ఉంది. జూలై 30 నాటికి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు నివేదించబడలేదు. బుధవారం నుండి కొత్తగా పిజి విద్యార్థులు చేరడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటివరకు 23 రాష్ట్రాల నుండి 274 మంది విద్యార్థులు రిపోర్ట్ చేశారు. ఇంకా కొంతమంది రిపోర్ట్ చేయాల్సి ఉంది. జూలై 31 రాత్రి 43 మంది విద్యార్థులకు జలుబు మరియు గొంతు ఇన్ఫెక్షన్లతో జ్వరం లక్షణాలు కనిపించాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు తక్కువగా ఉండటంతో వారిని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి విశ్వవిద్యాలయం బస్సు మరియు అంబులెన్స్ను ఏర్పాటు చేసింది. 54 మంది విద్యార్థులలో 26 మంది కాగా, 17 మంది విద్యార్థులు అడ్మిట్ అయ్యారు. 17 మందిలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఆస్తమా కారణంగా జ్వరం మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటం వల్ల పరిశీలనలో ఉన్నారు. మిగిలిన వారు హాస్టల్కు తిరిగి వచ్చారు. మిగిలిన విద్యార్థులను తనిఖీ చేయడానికి విశ్వవిద్యాలయం సముద్ర ప్రభుత్వ ఆసుపత్రిని అభ్యర్థించింది. ఈ రోజు ఉదయం నుండి వారు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. నిన్న రాత్రి నుండి, విశ్వవిద్యాలయ సిబ్బంది మరియు వార్డెన్లు వారిని పర్యవేక్షించే పనిలో ఉన్నారు. ఈ రోజు ఉదయం డీన్ మరియు అధ్యాపకులు కూడా ఆసుపత్రిని సందర్శించారు. విద్యార్థులు 23 రాష్ట్రాల నుండి ప్రయాణాలు చేసి వచ్చారు. వీరిలో చాలా మంది ఈశాన్య ప్రాంతాల నుండి వచ్చినవారున్నారు. వాతావరణ పరిస్థితులలో మార్పు కారణంగా ప్రభావితమయ్యారు. ఎటువంటి ఆహార కల్తీ జరగలేదు. కూడా క్యాంపస్ను సందర్శించారు వివరాలు తెలుసుకున్నారు.

# 'పేదల సేవలో' ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు











కడప **కదిలించే వార్త/ ఆగస్టు 01:** కడప జిల్లా, జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో' ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజా వేదిక సభలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ కడప జిల్లా నేతలు.

# అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి వితంతు స్పౌజ్ పింఛన్లు మంజూరు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలతో నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసిన టీడీపీ యువ నాయకులు

ఎమ్మెల్యే దగ్గుపాటి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు







అనంతపురం అర్బన్,**కదిలించే వార్త/ ఆగస్టు 01:** అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి కొత్తగా వితంతు స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయి. ఇటీవల భర్తలు కోల్పోయి నిస్సాహాయ స్థితిలో ఉన్న మహిళలు స్పౌజ్ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ పింఛన్లను రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు చేసింది. ఇందులో అనంతపురంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీలకు కలిపి 387 పింఛన్లు మంజూరు చేశారు. ప్రతి నెల వచ్చే పింఛన్ మొత్తంతో పాటు ఈసారి కొత్త పింఛన్లకు 15లక్షల 48వేలు అదనంగా వచ్చింది. ఈ కొత్త పింఛన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు టిడిపి యువ నాయకులు సుందర్, బోయపాటి అశోక్ తో పాటు ఇతర నాయకులు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. 13, 9, 11, 20, 4 డివిజన్ల స్థానిక టిడిపి నాయకులతో కలిసి లబ్ధిదారులకు నాలుగు వేల రూపాయలు అందజేశారు. కొత్తగా పింఛన్లు అందుకున్న మహిళలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా ఈ పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నామని కూటమి ప్రభుత్వం ఇప్పుడు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 4వేల రూపాయల పింఛన్ అందిస్తోందని..యువ నాయకులు సుందర్, అశోక్ అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో నియోజకవర్గ వ్యాప్తంగా తొలి రోజే 95శాతంకి పైగా పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు. వీరితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జై భీమ్ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఆగని మట్టి దోపిడీ సిందనూరు నాగరాజు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫ్లాష్! ఫ్లాష్!! ఫ్లాష్!!!

### రాయదుర్గం నియోజకవర్గం లో భారీ దోపిడీ!!!!








డి.హిరేహాళ్ మండలం,**కదిలించే వార్త/ ఆగస్టు 01:** అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం, మడేనహల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి నుండి వందల టిప్పర్లతో భారీ యంత్రాలతో పగలు రాత్రి తేడా లేకుండా కోట్లాది రూపాయల విలువైన గ్రావల్ మట్టిని, కొంతమంది రాజకీయ నాయకులతో కలిసి కర్ణాటకకు తరలిస్తున్న ప్రభుత్వ అధికారులు. కంచె చేను మేసినట్టుగా సాక్షాత్తూ ప్రభుత్వ అధికారులే అక్రమ వ్యాపారాలకు పూనుకుంటే ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు? రాజ్యాంగాన్ని అమలు పరిచేది ఇంకెవరు? జీతం సరిపోలేదా? గీతం తక్కువగా ఉందా? జీతం గీతం రెండూ కాకుండా ఇంకా మూడవ అదనపు ఆదాయం కావలసిందేనా? జిల్లాస్థాయి అధికారులకు ఈ విషయం తెలుసో తెలియదో లేక వారి ప్రోద్బలంతోనే ఇవన్నీ జరుగుతున్నాయా అనే విషయం ఆ భగవంతునికే ఎరుక. ప్రతినిత్యం నీతి గురించి నిజాయితీ గురించి పారదర్శకత గురించి పుంఖానుపుంఖాలుగా నీతి వాక్యాలు ప్రబోధించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, పర్యావరణం గురించి పాఠాలు నేర్పించే ఉపముఖ్యమంత్రి గారు, సుపరిపాలనలో మొదటి అడుగు అంటూ త్వరలో ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్న నారా లోకేష్ గారు క్రింది స్థాయిలో ఏమి జరుగుతుందో తెలియదా లేక అన్నీ తెలిసీ లేదా మీ అనుమతులతోనే ఇవన్నీ జరుగుతున్నాయా లేదా వచ్చిన సంపాదనను మీ వరకూ ఏమైనా పంపిస్తున్నారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన ఫోర్త్ స్టేట్ మీడియా సోదరులు ఒకసారి అనంతపురం జిల్లా, డి.హిరేహాళ్ మండలం, మడేనహల్లి గ్రామ చుట్టుపక్కల ఏమి జరుగుతుందో ఒక్కసారి అటువైపు తలెత్తి అయినా చూడాలని మనవి చేసుకుంటున్నాము.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



అనంతపురం వైద్యం,**కదిలించే వార్త/ ఆగస్టు 01:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అనంతపురం పట్టణంలోని సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం సమావేశ భవనం నందు ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహర్ అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి , సర్వజన ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ ,డి ఐ ఓ డాక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని,బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని,బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని తల్లిపాలుకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు, అంతేకాక పుట్టినది మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలు తల్లిపాలు తోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని దీనివల్ల బిడ్డ మరియు తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు ,ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్,హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీ కి,ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబ సభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు, ఈరోజు నుండే ఈ నెల ఏడో తేదీ దాకా ఏడు రోజులు పాటు ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాసులు,గైనకాలజీ విభాగం అధికారి డాక్టర్ సుచిత్ర, డి పీ హెచ్ ఎన్ ఓ ప్రమీలా దేవి ,డెమో త్యాగరాజు,ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డి ఎస్ వి రాజు చిన్నపిల్లల విభాగం డాక్టర్స్ వారి సిబ్బంది ఆసుపత్రికి విచ్చేసిన గర్భవతులు, పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

